


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 09-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 181 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఏపీ ప్రత్యేక హోదాకు

# మద్దతిస్తాం



- ఆంధ్రా ప్రజలు మంచోళ్లే..
- మనం బతకాలె.. వాళ్లు కూడా బతకాలె
- తెరాస, వైకాపా కలిసి 35 ఎంపీ స్థానాలు సాధిస్తాయి
- తెరాస అధినేత, సీఎం కేసీఆర్

వికారాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదాకు, పోలవరం ప్రాజెక్టుకు తమ పార్టీ మద్దతిస్తుందని తెరాస అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వికారాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఏపీ రాజకీయాలపై వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు డిపాజిట్ రాకుండా ఓడిపోతున్నారని వ్యాఖ్యానించారు. దేశంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరాలో తరువాయి 2లో..

## పేద రైతులకు పింఛను..



దిల్లీ: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికను విడు దల చేసింది. ప్రధాని తరువాయి 2లో..

## సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 11వ తేదీ శెలవు

**పోలింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న భవనాలకు 10న శెలవు**

**ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె భాస్కర్**



విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికలు ఈ నెల 11వ తేదీ గురువారం జరగనున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలు, తరువాయి 2లో..

### యుద్ధం ప్రకటించాక

## వైఎస్సార్‌సీపీ వెనుకడుగు వేయదు



హైదరాబాద్: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాజకీయ నాయకుడు కాదని.. కుల మీడియా సృష్టించిన నాయకుడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి విమర్శించారు. అందులో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పాత్ర కూడా ఉందని ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..

కుల మీడియాలో ఒక్క వారం రోజుల పాటు చంద్రబాబును చూపించక పోతే ఆయన ఉండరని తరువాయి 2లో..

### హామీలు నెరవేర్చకుంటే

## రాజీనామా చేయండి



వార్త 2వ పేజీలో..






# పత్రికా ప్రకటన అధికార్లు, సిబ్బంది ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## కె.భాస్కర్ జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి



విశాఖపట్నం : జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగము సర్వసన్నద్ధం కావాలని జిల్లా, సెక్టారు అధికారులను, నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఎన్నికల అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధత, ఏర్పాట్లు, సిబ్బంది, స్థానిక ఏర్పాట్లు, పోల్ మేనేజ్ యాప్, పోల్ మెటీరియల్ కలక్షన్, పోస్టల్ బ్యాలట్, వీడియోగ్రఫీ, మాక్ పోలింగ్ , సిబ్బంది రవాణ ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, సీలింగ్ మరియు స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు తదితర విషయాలపై పలు సూచనలు చేసి , వారి సందేహాలను నివృత్తి పర్చారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ స్టేషన్ విధి నిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగి చిన్న చిన్న సాంకేతిక అంశాలపట్ల శ్రద్ధ వహించాలన్నారు. సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లగా స్థానిక వ్యక్తులను ఏర్పాటు చేసుకోవాలని వారితో అనుసంధానం కలిగి ఉండాలన్నారు. రూట్ ఆఫీసరు నియామక పత్రాన్ని తప్పకుండా కలక్టరేట్ కు పంపాలన్నారు. సదరు రూట్ ఆఫీసరు డిస్పాచ్ సెంటర్ నుండి చివరి పోలింగ్ స్టేషన్ వరకు చూసుకోవాలని, అన్ని పోలింగ్ పార్టీలను వారి గమ్యాలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూం మరియు కౌంటింగ్ ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు, అబ్జర్వర్లకు తెలియజేయాలన్నారు. వోటర్ల స్లిప్స్ పంపిణీ ఈ రోజు సాయంత్రానికి పూర్తిగావించి కలక్టరేట్ కు ఎక్నాలెడ్జ్ మెంటు అందజేయాలన్నారు. సదరు ఎక్ నాలెడ్జ్ మెంటును తాను తప్పక పరిశీలిస్తానన్నారు. వోటరుకు ఒకటి కంటే అధికంగా వోట్లు ఉంటే వోటు వేసినపుడు టిక్ చేసుకుని మిగతా చోట్ల వద్ద రౌండ్ చేసుకోవాలన్నారు. బ్రెయిలీ బాలెట్లను నియోజక వర్గాల వారీగా తీసు కెళ్లి (అ సెంబ్లీ /పార్లమెంటు) పోలింగ్ స్టేషన్ లకు అందజేయాలన్నారు.

వి.వి.ప్యాట్లు, మాక్ పోలింగ్ ప్రొసీజర్ పోస్టర్ లను తీసుకు వెళ్లాలన్నారు. ఎలక్షన్ మెటీరియల్ 128 అయిటమ్స్ చెక్ లిస్టు ప్రకారము తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1200 వీల్ ఛైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని వినియోగించుకునే వోటర్లకు వోటు హక్కు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జరగాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు వెయ్యి రూపాయల నగదును యివ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆర్ ఓ ల వద్ద 5 లక్షల రూపాయలను వివిధ అవసరాల నిమిత్తం అందిస్తామన్నారు. డిస్పాచ్ కేంద్రాల వద్ద పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు గావించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లోను అవసరమైన సామగ్రిని ఏర్పాటు గావించుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు పోల్ మేనేజ్ మెంటు యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి బస్సులను ఏర్పాటు గావించడం జరుగుతుందన్నారు. ఆర్ ఓ లు ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, నిబంధనలు, మొదలగు వాటన్నింటి పైనా దృష్టి సారించాలన్నారు. ఎన్నికల రోజున పోలింగు స్టేషన్ల అవసరాల నిమిత్తం స్థానిక స్కూళ్ల నుండి పర్నీచరు తీసుకుని తిరిగి యిచ్చేయాలన్నారు.



# వాసుపల్లిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం



డాబాగార్డెన్స్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్‌ను మరల అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని టిడిపి సీనియర్ నాయకురాలు గనగళ్ల సత్యవతి, కే. శ్రీనులు పేర్కొన్నారు. 29వ వార్డు ఈత పేటలోని వాసుపల్లి గెలవాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

గనగళ్ల సత్యవతి, కే. శ్రీను ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య, శ్రీను లు మాట్లాడుతూ వాసుపల్లి దక్షిణ నియోజకవర్గ అభివ ృద్ధి, ప్రజా సమస్యలపై అలుపెరగని కృషిని అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలను ప్రజలను సొంత మనుషులుగా చూడటంలో వాసుపల్లి కుటుంబం ప్రథమ స్థానాన్ని ఆక్రమించిందన్నారు. ఈ ప్రచారానికి ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో జి. వాసంతి, ఆకుల కనక, సంతోష్, రమణమ్మ, లక్ష్మి, ఈశ్వరమ్మ, ఉమా, టిడిపి నాయకులు, వాసుపల్లి అభిమానులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసుపల్లిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# 11 నుంచి పైడా కౌశిక్ నాటకోత్సవాలు

## మద్దిలపాలెంలోని కళాభారతిలో ..



డాబా గార్డెన్స్: ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి ఆహ్వాన సాంఘిక నాటికల పోటీలను మద్దిలపాలెంలోని కళాభారతిలో దివంగత పైగా కౌశిక్ నాటకోత్సవాలుగా నిర్వహిస్తున్నట్టు కళాభారతి కార్యదర్శి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కళాభారతి అధ్యక్షులు సి ఎస్ ఎన్. రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పైడా విద్యాసంస్థల ఛైర్మన్ క ృష్ణప్రసాద్ రెండు లక్షల విరాళాన్ని అందించారన్నారు. ఈ నాటక పోటీలను 14 వ సారి నిర్వహిస్తున్నామన్నారు.

ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులచే సాంఘిక నాటకాలు ప్రదర్శించబడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కవి రచయిత కేజీ వేణు, ఆచార్య బాబి వర్ధన్ తదితరులు పాల్గొని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓటర్ స్లిప్పులతో ఓటర్ల తికమక

కొయ్యూరుః అధికారులు గ్రామాల్లో ముమ్మరంగా పంపిణీ చేస్తున్న ఓటరు స్లిప్పుల్లోని పిఎస్‌ల అడ్రస్‌లు ఓటర్లను తికమకపెడుతున్నాయి. ఓటర్ స్లిప్‌లోని పిఎస్ అడ్రాసు ఇంగ్లీషులో బాగానే ఉన్నప్పటికీ తెలుగులో మాత్రం పొరపాటున వేరే గ్రామం పేరు ముద్రింపబడి ఓటర్లు అయోమయానికి గురౌతున్నారు. మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం ఓటర్లకు పంపిణీ చేసిన ఓటరు స్లిప్‌లో పిఎస్‌ల అడ్రస్‌లు రాజేంద్రపాలెం ఓటర్లకు పని చేసిన ఓటర్ స్లిప్పుల్లో పిఎస్‌ల అడ్రస్‌లు ఇంగ్లీషులో కరక్టుగానే ఉండగా తెలుగులో మాత్రం గరిమండగా ముద్రింపబడింది. అలాగే కొయ్యూరు గ్రామానికి చెందిన కొంత మంది ఓటర్లకు అందించిన స్లిప్‌లలో కూడా పలకజీడి పేరు ఉండటంతో గందరగోళానికి గురౌతున్నారు. వీటిపై రెవెన్యూ అధికారులు వివరణలిస్తూ తెలుగులో అడ్రాస్‌లు తప్పుగా ముద్రించబడ్డాయని వాటిని పరిగణలోనికి తీసుకోవద్దని పోలింగ్ బూత్ నెంబర్లనే పరిగణలోనికి తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రావికమతంః మరుపాక మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి హాల్ టిక్కెట్, ఆధార్ నెంబరుతో ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి గ్రూపులు మాత్రమే ఉన్నాయని చెప్పారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 5 పిర్యాదులు

విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 5 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 5 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 5 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఇతరులకు సంబంధించి 5 పిర్యాదులు అందాయి.

# గాజువాక నియోజక వర్గంలో దొడ్డి రమణ ఆధ్వర్యంలో ప్రచారం



గాజువాక : గాజువాక నియోజిక వర్గంలో సోమవారం 50 వ వార్డ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డి రమణ ఆధ్వర్యంలో బారి జన్న సంఖ్యలో వికాష్ నగర్,వికాష్ నగర్ కోలని,గిరిజకోలని గడప గడపకు తెరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు జగన్ గారు ప్రవేశ పెట్టిన నవరత్నాలు పదకలవాలనే ప్రజలకు సరియైన లబ్బిచేకురుతుంది అని అన్నారు అందువలనే మన శాసన సభ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి గారికి,లోకసభ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ గారికి ఫ్యాన్ గుర్తికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించివలందిగా ఆయవార్డ్ ఓటర్లకు ప్రసారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దొడ్డి రమణతో పాటు మంత్రి మంజుల, సంపంగి అప్పలనాయుడు,గంతిపిల్లి అమ్మోరు, అజీర్, తెబోడి శంకర్, నోల్లి స్వామి,ధనరాజు, కంబాల బాపన్న్య, నోల్లి పోలరాజు, కడవల నగేష్, తులసి, శ్రీను, పాల అప్పలరెడ్డి మరియు పార్టీ అబిమానులు కార్యకర్తలు వేలాది మంది జనాలతో ర్యాలీలో పోలోగ్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించివలిందిగా ప్రసారం నిర్వహించారు.

# శరవేగంగా ర్యాంప్‌లు, రెయిలింగ్ పనులు

రావికమతంః మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంప్‌లు, రెయిలింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఓటింగ్ సమయంలో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు సర్వశిక్ష అభియాన్ నిధుల నుంచి 15 ర్యాంప్‌లకు రూ.20 వేలు చొప్పున రూ.3లక్షలు,25 హ్యాండ్ రెయిలింగ్ ఏర్పాటుకు రూ.15వేలు చొప్పున రూ.3లక్షలు మంజూరయ్యాయి. గుడ్డిప, మట్టవానిపాలెం, సాయినగర్, కొత్తకోట జూనియర్ కళాశాల, గంపవానిపాలెం, దొండపూడి, చీమలపాడు తదితర 15 పాఠశాలల్లో ర్యాంప్‌లు నిర్మిస్తుండగా, చీమలపాడు, కొత్తకోట, రావికమతం, మేడివాడ, తట్టబంద తదితర 20 పాఠశాలల్లో హ్యాండ్‌రైల్స్ ఏర్పాటు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయని సర్వశిక్షా అభియాన్ జెఈ పి.మూర్తి తెలిపారు.


# మైక్రో పాకెట్స్ వారీగా పారిశుధ్యం నిర్వహించండి

## ఇళ్లు, అపార్టుమెంట్ల నుండి తడి - పొడి చెత్త సేకరించండి

## డ్రెయిన్లు, గెడ్డలను పరిశుభ్రం చేయండి

## టిఫిన్ షాపునకు రూ.500లు జరిమాన

## జీవిఎంసీ కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: మైక్రో పాకెట్ల వారీగా పారిశుధ్యం నిర్వహించాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా 9వ వార్డు హెచ్.బి.కాలనీ, ఎం.ఎం.టి.సి. కాలనీలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు కార్యాలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఇళ్ళు అపార్టుమెంట్లనుండి తడి చెత్త - పొడి చెత్త వేరువేరుగా అందజేసేలా చూడాలని పేర్కొన్నారు. వేరు చేసి ఇవ్వకపోతే, నిల్వ చేయకపోతే చెత్త తొలగించడం, రవాణా చేయవద్దని ఆదేశించారు. గెడ్డలు, డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలని పేర్కొన్నారు. రోడ్ల మార్జిన్లను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేకెంట్ ల్యాండ్‌ను పరిశుభ్రం చేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతకు భంగం కలిగించేలా టిఫిన్ షాపును నిర్వహిస్తున్నందున ఐదు వందల రూపాయలు జరిమాన విధించాలని ఆదేశించారు.

9వ వార్డు హెచ్.బి. కాలనీలో, ఎం.ఎం.టి.సి. కాలనీలో పర్యటించారు. కాలువలలో చెత్త పేరుకుపోయి మురుగు నిల్వఉండడం, దోమల ఉత్పత్తి, వ్యాప్తికి దోహదపడుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.ఎస్.మూర్తి, సిఎంఓహెచ్ డా॥ హేమంత్‌ను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. విధినిర్వహణలో అంకితభావం, నిబద్ధత అవసరమని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యటనలో ఎడిసి (జనరల్) జి.వి.వి.ఎస్. మూర్తి జోనల్ కమిషనర్ శ్రీనివాస్, ఎసిపి నాయుడు, ఇ. ఇ. వెంకటి జోనల్ సిబ్బంది పాల్గొన్నారు..

# అయ్యన్నపాత్రుడు గెలుపే దళితుల అభివృద్ధికి సోపానం

## దళిత సంఘ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముమ్మరం చేసిన ప్రచారం



గొలుగొండః నర్సీపట్నం నియోజకవర్గంలో అయ్యన్నపాత్రుడు గెలుపు ఖరారైనట్లేనని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చిట్ల చలపతి, ఎం.అప్పలరాజు అన్నారు. వీరంతా గొలుగొండ మండలంలో సోమవారం పర్యటన చేశారు. పలు గ్రామాల్లో దళిత కాలనీలో సమావేశాలు ఏర్పాటు చేసి అయ్యన్నను గెలిపించాలని అభ్యర్థించారు. దళితుల అభివృద్ధి కోసం, వారి పిల్లల భవిష్యత్ కోసం నర్సీపట్నంలో మంత్రి ఏర్పాటు చేసే అంబేద్కర్ భవనం కోసం అయినా ఆయన్ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయ్యన్న సుదీర్ఘ అనుభవం, సమర్ధవంతమైన నాయకుడన్నారు. ఆయన గెలుపు ఇంచుమించు ఖరారైనట్లేనని, అన్ని వర్గాలు ఆయనకు మద్దతు తెలుపుతున్నందున దళితలంతా ఆయన వెంట నడవాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగారు. చలపతి రెండు చేతులతో నమస్కరిస్తూ మహిళను అడిగారు. ఓటు బ్యాలెట్ పేపరును చూపిస్తూ డిహెచ్‌పిఎస్ నాయకులు ఎం.అప్పలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గాతాడ సహదేముడు, రెల్లి సంఘం నాయకులు పాపారావు, డికెఎస్ అధ్యక్షులు నూకరాజు పాల్గొన్నారు.

# టీడీపీకి ఓటు వేయండి

రోలుగుంటః మండలంలో పలు గ్రామాల దళిత యువకులు టీడీపీకి ఓటు వేయమని స్పష్టం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పలు గ్రామాల యువకులు ఒక చోట కలిసారు. టీడీపీలో తమ సామాజిక వర్గానికి జరిగిన నష్టం, ఎస్సీ కార్పొరేషన్ నిధులు వినియోగంలో జరిగిన అన్యాయంపై చర్చించారు. ఈ ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. బాబు వస్తే జాబు వస్తుందనుకున్నాం. ఆశపడి భంగ పడ్డామన్నారు. అన్ని వర్గాల కోసం వైసిపి విడుదల చేసిన మ్యానిఫెస్టోను నమ్ముతున్నామని, జగనన్నకే మద్దతు తెలుపుతున్నామని చెప్పారు.

# ఓటరు స్లిప్పుల పంపిణీ సక్రమంగా నిర్వర్తించాలి




నాతవరంః ఓటరు స్లిప్పుల పంపిణీలో పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు సక్రమంగా నిర్వహించాలని నాతవరం తహశీల్దార్ చలుమూరి లక్ష్మణప్రసాద్ సూచించారు. ఈ మేరకు మండలంలో ములగపూడి, బెన్నవరం, మర్రిపాలెం, నాతవరం గ్రామాల్లో బూత్ లెవెల్ అధికారులు ఓటరు స్లిప్పుల పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దివ్యాంగులు, అంధులకు ఓటరు స్లిప్పులను ఆయన అందజేశారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో నిర్లక్ష్యం చేయరాదన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆప్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవ జోన్‌కు సంబంధించి మూడు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీకి ఓటు వేయండి



నర్సీపట్నంః సంక్షేమ, అభివృద్ధి కోసం టీడీపీకి ఓటు వేయండని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని లింగాపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలు అయ్యన్నకు హారతులు ఇచ్చారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## చర్చనీయాంశంగా బిజెపి మనుగడ

బీజేపీ స్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ యోధుడు అద్వానీ కార్యకర్తలకు రాసిన లేఖ చర్చానీయాంశమైంది. ఒకప్పుడు హిందుత్వ రాజకీయాలకు కేంద్ర బిందువుగా వెలిగిపోయిన అద్వానీ ఇప్పుడు భిన్నత్వం, ప్రజాస్వామ్యం గురించి కార్యకర్తలకు హితబోధ చేయడం ఆశ్చర్యకరమే. ఐదేండ్ల మోదీ పాలన నేపథ్యంలో ఒక సీనియర్ నాయకుడిగా కార్యకర్తలకు మన దేశ సంస్కృ తి, ప్రజాస్వామ్యం, అసలైన జాతీయతావాదం గురించి దిశానిర్దేశం చేయడం ఊరట కలిగించేదే. కాకపోతే ఆయన మన దేశ సంస్కృతి, భిన్నత్వాన్ని గౌరవించవలసిన ఆవశ్యకత, జాతీయత ముసుగులో నిరంకుశత్వం పడగవిప్పే ప్రమాదం గురించి ఆలస్యంగా తెలుసుకున్నారనిపిస్తున్నది. మొదట జనసంఘ్ ప్రయోగం ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, భారత పరిస్థితుల కు అనుగుణంగా లౌకిక ప్రజాస్వామ్య చట్రంలో భిన్నత్వాన్ని గౌరవించక తప్పదనే భావన జనసంఘ్ నాయకులలో ఏర్పడ్డది. ఎమర్జెన్సీ కాలంలో భిన్న ఆలోచనా ధోరణులు గల నాయకుల సాహచర్యం బీజేపీ నేతలకు లభించింది. ఈ క్రమంలో జనతా పార్టీలో భాగస్వాములు కావడం అందులో మళ్ళా ద్వంద్వ సభ్యత్వ వివాదం రావడంతో బీజేపీ స్థాపన జరిగింది. హిందుత్వను పూర్తిగా వదులుకోనప్పటికీ, రాజకీయ పార్టీ ఉదార స్వభావాన్ని కలిగిఉండాలనే గ్రహింపు వచ్చింది. కానీ రథయాత్ర చేపట్టడం ద్వారా మతవాద రాజకీయాలను పెంచింది అద్వానీయే. బీజేపీని హటాత్తుగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మార్చిన తరువాత తనకు ప్రధాని పదవి దక్కడం ఖాయమని ఆయన భావించారు. కానీ అత్యున్నత పదవి ఏదీ దక్కక పోగా మతవాద రాజకీయాలను పెంచి పోషించితే ఫలితాలు ఎట్లా ఉంటాయో ఆయనకు ఇప్పుడు అనుభవంలోకి వచ్చింది. మోదీకి వ్యతిరేకంగానే అద్వానీ కార్యకర్తలకు ఈ లేఖ రాశారనేది స్పష్టం. మనతో విభేదించిన వారిని దేశ వ్యతిరేకులు అనడం జాతీయతావా దం కాదు. వ్యక్తిగతంగా, రాజకీయంగా పౌరుడి స్వేచ్ఛకు పార్టీ కట్టుబడి ఉన్నది... భిన్నత్వాన్ని, భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించడమే ప్రజాస్వామ్య అంతస్సారం. బీజేపీ ఏనాడూ తమతో విభేదించిన వారిని శత్రువులుగా చూడలేదు.. అని అద్వానీ లేఖలో పేర్కొన్నారు. మోదీని విమర్శిస్తే దేశ ద్రోహులే అన్నట్టుగా ప్రచారం అవుతున్న తరుణంలో అద్వానీ ఈ విధంగా రాశారు. గాంధీనగర్ ప్రజలతో తన అనుబంధాన్ని అద్వా నీ గుర్తు చేసుకున్నారు. 1991 నుంచి తాను ఆరుసార్లు ఇదే స్థానం నుంచి పోటీచేశానని లేఖ లో వివరించారు. మోదీ కాలం వచ్చిందని అద్వా నీ చాలా ఆలస్యంగా గ్రహించారు. ప్రధాని అభ్యర్థిగా మోదీ పేరు ఖరారు కాకుండా కొద్ది రోజులు అపగలిగారు. ఇరువురి మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్న తరువాత కూడా, సంఘ పరివార్‌పై నమ్మకంతో కావచ్చు, రాష్ట్రపతి పదవి వస్తుందని ఆశపడ్డారు. ఇప్పుడు అద్వానీ వయసు 91 ఏండ్లు. ఈ వయసులో అవకాశం ఇస్తే మరోసారి గాంధీనగర్ నుంచి పోటీ చేయాలని అద్వానీ వంటి సీనియర్ నాయకుడు తహతహలాడకూడదు. కాకపోతే తన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని వివరిస్తూ, ఏవైనా పొరపాట్లు చేసి ఉంటే సమీక్షించుకొని, దేశ ప్రజలకు, కార్యకర్తలకు హితబోధ చేస్తే దానికి విలువ ఉంటుంది. పద్నాలుగేండ్ల వయసులో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చేరిన నాటి నుంచి తన సుదీర్ఘ ప్రయాణం ఆయనకు గుర్తుకు వస్తున్నది. తన రాజకీయ జీవితం ముగింపునకు వచ్చిందని ఆయనకు అర్థమైంది. ఈ ఆవేదన లేఖలో స్పష్టంగా కనిపిస్తున్నది. బీజేపీని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అనే స్థాయికి తీసుకువచ్చిన అద్వానీ ఏదో ఒక దశలో తాను ప్రధాని అవుతానని ఆశించారు. కానీ వాజపేయి తరువాత తనకు అవకా శం దక్కుతుందనే సరికి బీజేపీ తాను అనుసరించిన విధానాల మూలంగా అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చింది. ఈలోగా తెరవెనుక శక్తులు మోదీని నాయకుడిగా ఎంచుకున్నాయి. దీంతో ఆయనకు దేశ అత్యుతన్నత పదవి తీరని కోరికగానే మిగిలిపోయింది. దీనికి తోడు మోదీ ప్రాబల్యం పెరిగిన తరువాత అగ్రనేత అయిన తనను పక్కకు పెట్టిన తీరు కూడా ఆయనను కలిచివేసింది. పాత తరం నాయకులు వేరు. మోదీ తరహా వేరు. మోదీ స్థిరపడే కొద్దీ సీనియర్ నాయకులను ఇంటికి పంపిస్తారనేది ఊహించిందే. కొందరు పంపించే వరకు వేచి ఉన్నారు. మరికొందరు ముందే తెలిసి తప్పుకున్నారు. కారణాలు ఏమిటో కానీ హిందుత్వ రాజకీయాలలో గుర్తింపు పొంది న ఉమా భారతి ఏడాది కిందనే పోటీ చేయడం లేదని ప్రకటించారు. సుష్మా స్వరాజ్ మోదీ తెరమీదికి రావడానికి ముందే ప్రధాని అభ్యర్థిగా గుర్తింపు పొందిన సీనియర్ నాయకులలో ఒకరు.

## బాబా ఆశీసులు అందరిపై ఉంటాయి : ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఏటికె అధ్యక్షులు డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్ సత్కారం



విజయనగరం: ఈనెల 16వ జరగనున్న సూఫీ మహనీయులు హజరత్ ఖాదర్‌షా ఖాదర్‌వలి బాబా (ర.అ)వారి 60వ ంధమహొాత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రత్యేక చద్దర్ (శేష వస్త్రం) అందించారు. ॰ ఉండవల్లి కేంపు హౌస్‌లో తనను కలిసిన గంధో త్సవ కమిటికి శుభాకాంక్షలు తెలు పుతూ...

"బాబా వారి దీవెనలు రాష్ట్రం అందరి ప్రజలపై ఉండాలని ఆశిం చారు. ఏ.టికె చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు, వృద్ధులకు, అనాధ నిరాశ్రయులకు చేస్న్ను సేవలకు స్పందించి సంస్థ అద్యక్షులు ఖలీలుల్లా షరీఫ్‌ని శాలువతో సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ బాబా తనయులు ఖలీల్‌తో పాటు గులాం జాఫర్ షరీఫ్, ఎం.డి.తాజ్‌ఖాదరి, మరియు ఎస్.ఎం.ఫైజాన్, ఎస్.ఎం .జావిద్, నోమన్, సత్మాన్, గుఫ్రాన్, ఆసీస్, నర్సింహరావు, నాగరాజు, జానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ అభ్యర్ధి వజ్జిపర్తి శ్రీనివాస్ ప్రచారం



విశాఖపట్నం : నగరంలోని పెదజాలారిపేటలో విశాఖ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్ధి పేడాడ రమణికుమారి, తూర్పు శాసన సభ నియోజకవర్గం అభ్యర్ధి వజ్జిపర్తి శ్రీనివాస్ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ, సైకిల్ ర్యాలీని పేడాడ రమణికుమారి ప్రారంభించారు.

అంతకుముందు ఆమె మాట్లా డుతూ ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇది కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుం దన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నృత్యోత్సవం



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బెంగు ళూరుకు చెందిన నృత్య కౌముది, నృత్య శిరోమణి, దూరదర్శన్ కళాకారిణి, మంజు భార్గవి శిష్యురాలు రేఖా సురేష్ నేతృత్వంలో జరిగిన నృత్యోత్సవం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో గణేశ స్తుతి, నారాయణం, దుర్గా తరంగం, శంకర శృంగేరీ శివం, పిబరే రామరసం, థిల్లానా తదితర గీతాలకు జి.శ్రావణి, మోక్షశ్రీ, నిధి సుభాష్, షాలిని తదితరులు నృత్యం గావించారు.

## ఎస్పీ గ్రీవెన్స్‌కు 8 ఫిర్యాదులు

విజయనగరం: జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల వేదికలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 8 ఫిర్యాదులు అందాయి.

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వ్యక్తి గతంగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ప్రకటనలులేవు...ప్రచారాలు లేవు

విజయనగరం : ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో జిల్లాలో ఒక విచి&త్రమైన వాతావరణాన్ని అటు పార్టీలు... ఇటు అధికారులు తీసుకువచ్చారు. ప్రతీ జిల్లాలో కనీసం పత్రికలకు ప్రకటనలేనా దక్కేవి. ఈదపా కేవలం ప్రెస్‌మీట్లే మిగిలాయి. కాగా జిల్లా యంత్రాంగం కూడా చాలా కట్టుదిట్టంగా వ్యవహరించడంతో జిల్లాలో ప్లెక్సలు... బేనర్లు...వాల్‌రైటింగులు...ప్రింటింగ్ ప్రెస్‌లు కూడా వెలవెలబోయాయి. ఆశించినంత మేర వ్యాపారాలు జరగక అంతా నిశ్చేష్టులైయ్యారు. ఉన్న కొద్దిసమయాన్ని కూడా వినియోగించుకోలేదు. సోమవారం ప్రధాన పార్టీలన్నీ మౌనంగా ఉన్నాయి. కేవలం అక్కడడక్కడ రోడ్ షోలతో సరిపెట్టుకున్నారు. ఎవరిని గద్దెనెక్కిస్తారన్న ఉత్కంఠ సర్వాత్రా నెలకుంది. పెద్ద మజార్టీలు రాకపోయినా గట్టెక్కుతే చాలు అన్న అభిప్రాయాలకు వచ్చేశారు. కారణం... అనుకున్న వారు ప్రచారాలకు రాకపోవడం ...పక్కలో బల్లెంలా ప్రత్యర్థి గూటికి చేరడం ఈ పరిణామాలు రహస&ంగా జరగడంతో పార్టీ కీలకనేతలు కూడా మౌనం వహించక తప్పలేదు. అందరూ అనుకున్న విధంగా ఈ సారి ప్రచారాల హోరు దుమ్ముదులుపుతారు అనుకుంటే రోజుకు కనీసం ఉదయం పూట 5 గంటలకు మించి ఎవరూ కన్పించలేదు. రాష్ట్ర నేతలు వచ్చినప్పుడు మాత్రం జనాలని తరలించడంలో సక్సెస్ అయ్యారు. ఇక జిల్లా యంత్రాగం నిరంతరం నిఘూ కన్నులతో పరిశీలించడంతో ఎక్కడా ఏ అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. నిత్యం ప్రచార ఖర్చును చూపెట్టడంలో ఏ మాత్రం తడబాటు కన్పించలేదంటే పార్టీ ప్రచారాలలో ఏంత ఖర్చు జరిగిందో అర్ధమౌతుంది. లక్షలాది రూపాయలు లోపాయకారిగా కార్యకర్తలకు చేరవచ్చు నేమోకానీ, మాకు దమ్మిడి కూడా ఓటర్లకు రాల్చలేదని విస్తుపోతున్నారు.

సారా, బ్రాందీ షాపుల్లో ముందే పోలీసులు కూర్చోవడం వెళుతున్న పార్శిళ్ళను తనిఖీ చేయడంతో మందు బాబులకు గుటక మింగుడుపడలేదు. ఏదో ఊడబొడు స్తారనుకున్న పత్రికలను కూడా ప్కన పెట్టేసరికి ఇష్టం ఉంటే వార్త వేయండి లేకపతే లేదు అని చెప్పకనే చెప్పేరు. ఈ విషయంలో మిగతా జిల్లాలకు విజయ నగరం ఆదర్శంగా మారిందా? అని అంతా ముక్కన వేలేసుకున్నారు. ఆటోల్లో జనం తీసుకెళ్ళుతున్న ఫొటోలు కూడా కలెక్టర్ కౌంట్ చేయించడంతో భయం..భయంగా ఓటర్లు వెళ్ళారు.

## సమయం కవి

### 'సర్కార్ - సోగ్గాలు'

ఓరే నాయినా।
ఎక్కడ్రా మీకు చాలలేదు
దాహం-దాహం అని చస్తున్నారు.
ఎక్కడ్రా మీకు చాలలేదు
ఆకలి-ఆకలి అని చస్తున్నారు.
సర్కార్ కొలవున్నోల్లారా।
ఎక్కడ చూసినా! మీరేరా।
సమ్మెలు - నిరాహారదీక్షలు
జీతభత్యాలు చాలవని..। ...ఓరే
మీ బ్రతుకు మాడా।
మీ పొరుగు- ఇరుగోడు
ఎదుటోడు- ప్రక్కోడు
ఎలా బ్రతుకుచున్నారో। .. చూస్తున్నారురా।
అది చాలక - దొడ్డి దారిలో
మీ సంపాదనలు - చేయి చాపడాలు
మీ వెనుక ఎంత తిట్టి పోస్తున్నారో।
ఆలోసించారురా।
అటు చూడండిరా।
కొండ మీద రాళ్లు కొట్టినోళ్లను
ఒక పూట తింటే -ఒక పూట పస్తునోళ్లను
అటు చూడండిరా।
బహు అంతస్తులు నిర్మించే కూలీల,
ఆర్తనాధాలను ....॥ఓరే॥
అటు చూడండిరా।
క్షణం... క్షణం గండంలా గడ్పే
ఆటో కార్మికుల ఆవేదనలను
అటు చూడండిరా।
ప్రైవేట్ సంస్థలలో సగం ఆకలిలో
చస్తున్నోలను
సర్కార్ మడం త్రిప్పిన రోజువస్తే;
దిన కూలీల రేట్లు అధిక మొత్తం పెంచిన రోజువస్తే;
సర్కార్ కొలువులకు ఎగబాకర
కూలి పనులకు పోయినట్లు చేసే రోజువస్తే;
జీతభత్యాలు చాలవని... సర్కార్ కోలవోళ్లు
సమ్మెలు నిరాహారదీక్షలుండబోవు ఏరోజు
....॥ఓరే॥

... రచన : ఎల్ సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : చైత్ర , తిథి : చవితి ప.245; కృత్తిక ఉ.9.20; రా.వ.1.13 ల 2.49.

మంగళవారం 09-04-2019

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

**కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లి స్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

. **కుంభం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి.

**మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సంకీర్తన

# అరిష్టాలను హరించే అయినవిల్లి గణపతి



సంపదలకు మహాలక్ష్మిదేవిని, మోక్షానికి పరమశివుడిని, సకల సౌభాగ్యాలకు వైకుంఠవాసుడిని ఇలా ఒక్కో భాగ్యానికి ఒక్కో దేవతను పూజించేకన్నా సర్వసౌభాగ్యాలకు, సకలైశ్వర్యాలకు, సకల సంపదలకు ఆదిదేవుడైన విఘ్నేశ్వరుణ్ణి కొలిస్తేచాలు కోరిన కోరికలు ఇట్టే నెరవేరుతాయి. అలాంటి విఘ్ననాయకుడు సిద్ధి వినాయకుడిగా అయినవిల్లిలో - తూర్పు గోదావరి జిల్లాలో అమల వాపురం పట్టణానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో కొరి కొలువైయ్యాడు.ఈ విఘ్ననాశకుడు కొలువైన ఈ ఆలయం చారిత్రక, ఆధ్యాత్మిక వైభవాలతో పాటుగా పౌరాణిక ప్రశస్తిని కూడా కలిగి ఉంది. ఈ సిద్ధి వినాయ కుడు స్వయంభువు. ఈ ఆలయాన్ని దేవతలందరూ నిర్మించారని, వేదవ్యాస మహర్షి ఈ వినాయ కుడిని ప్రతిష్టించి నట్లు స్థల పురాణం ద్వారా తెలు స్తోంది. మహాభారత యుద్ధా నంతరం వేదవ్యాసుడు దక్షిణదేశ యాత్రలు చేస్తున్నప్పుడు అయిన విల్లి చేరుకున్నారట. అప్పుడిక్కడ సిద్ధి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు చేసినట్టు స్థలపురాణం చెప్తోంది. ఈ సిద్ధి వినాయకుణ్ణి దక్ష ప్రజాపతి పూజించినట్లుగా పురాణాలు వెల్లడిస్తున్నాయి. శివుని ఆగ్రహానికి గురైన దక్షప్రజాపతి యాగం వీరభద్రేశ్వరుని వల్ల ఆగిపోయిన తర్వాత

- దక్ష ప్రజాపతి ఇదంతా నేను ముందు విఘ్నేశ్వరుని పూజచేయక పోవడం వల్లే ఇన్ని ఆటంకాలు కలిగాయని విఘ్నేశ్వరుని ముందు పూజించి ఆ తర్వాత యజ్ఞ పరిసమాప్తి చేస్తానని ఈ సిద్ధి వినాయకుడిని పూజించారట. ఇక ఎలాంటి విఘ్నాలు లేకుండా శివునికి అనుగ్రహంతో యాగం పరిసమాప్తి చేసుకొన్నారని పురాణోక్తి. మరికొందరు ఈ వినాయకుడిని స్వయంభువుగా కూడా ఆరాధిస్తారు.

**కొబ్బరికాయతో సంతృప్తి:**

ఇన్ని ప్రశస్తులు కలిగిన ఈ వినాయకుడికి భక్తులు కోరిన కోర్కెలు ఈడేరటానికి కొబ్బరికాయను సమర్పిస్తారు. ఇలా కొబ్బరి కాయను కొట్టడం ద్వారా తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అయినవిల్లి సిద్ధి వినాయకుడిని ప్రమాణాల వినాయకుడు అనీ మరో ప్రశస్తి కూడా ఉంది. ఈ స్వామి వారి భక్తులు ఈ స్వామిమీద ప్రమాణ చేసి సాక్ష్యం చెప్తే వారికి తిరుగులేని విజయం లభిస్తుంది. ఒకవేళ అబద్ధపు సాక్ష్యం ఎవరైనా చెప్తే ఆదిదేవునికి కోపానికి గురికావాల్సిందేనంటారు అనుభవజ్ఞులు.

**శిల్పసంపద:**

చారిత్రకంగా పరిశీలించినప్పుడు ఈ అయినవిల్లి వినాయకుని ఆలయ ముఖమండపం 1953లో ప్రతిష్టించబడగా 1986లో గర్భాలయ విమాన శిఖరాన్ని పునర్నిర్మించారు. తూర్పు దక్షిణాన ఉన్న గాలిగోపురాలలో 1991లో ఈ ఆలయానికి దక్షిణ గోపురం నిర్మించబడింది. ఇది చాలా ఎత్తుగాను, అరుదైన శిల్పసంపదతో కూడి అత్యంత మనోహరంగా కనిపిస్తుంది.విశాలమైన ఆవరణతో ఎత్తయిన ప్రాకారాలతో శిల్ప కళాశోభితమైన ఈ ఆలయం భక్తులనేకాక పర్యాటకులను కూడా ఆకర్షిస్తోంది. ప్రధాన ద్వారాన్ని దాటుకుని లోనికి ప్రవేశించగానే సుమారు 45 అడుగుల ఎత్తున్న ధ్వజస్తంభం దర్శనమిస్తుంది. ప్రధాన ఆలయం ముఖమండపం అంతరాళం గర్భాలయాలను కలిగి ఉంది. గర్భాలయంలోని స్వామి మూడు అడుగుల ఎత్తుతో దివ్యమంగళునిగా దర్శనం ఇస్తారు.ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామి, శ్రీ అన్నాపూర్ణాదేవి, శ్రీవిశ్వేశ్వరస్వామి శ్రీ కాలభైరవ స్వామి ఇలా వీరంతా ఈ ప్రాంగణంలోని ఉపాలయాల్లో కొలువుదీరి వినాయకునితోపాటుగా పూజలందుకుంటూన్నారు. అయినవిల్లి క్షేత్రపాలకుడుగా శ్రీకాలభైరవస్వామి పూజలందుకుంటున్నారు. ముఖమండపం పైన నృత్యగణపతి కొలువుదీరాడు.ఈ సిద్ధివినాయకునికి నిత్య పూజలతోపాటుగా విశేషారాధనలు జరుగుతుంటాయి. ప్రతిరోజు నారికేళ ఫలోదకజలములతో, సప్తనదీ జలాలతోను అభిషేకాలు జరుపుతారు. చవితి తిథులతో పాటుగా ఏకాదశి దశిమి తిథుల్లోను ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రీ లక్ష్మీ గణపతిహోమం నిర్వహిస్తారు.

ప్రత్యేకంగా రుదక్ష పూజచేస్తారు. గణపతి నవరాత్రులు, భాద్రపద శుక్ల చవితినాడు వార్షికోత్సవాలు ఆరంభించి తొమ్మిదిరోజుల పాటు అంగరంగ వైభోగంగా ఈ స్వామివారికి మహోత్సవాలను నిర్వహిస్తారు.




**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## అధీప్‌రాజ్‌కు ఒక్క అవకాశము ఇవ్వండి

**- పరవాడ ప్రచారములో వైసీపీ నాయకులు**
**- వైసీపీలోకి వలసలు**



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో సోమవారము వైసిపిరాష్ట్రసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,వైసిపిమండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు, తాజామాజీ సర్పంచ్ చుక్కరామునాయుడు అద్వర్యంలో విస్తృతప్రచారము చేపట్టారు. ఇంటిఇంటికివెళ్ళి ఒటర్లనుఅదీప్ రాజ్ కు ఒక్కఅవకాశము ఇవ్వాలనీ అభ్యర్ధించారు. నవరాత్నలును గురించి ప్రజలుకు వివరించారు. ప్యాన్ గుర్తుకుఒటేసి అదీప్‌రాజ్‌ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలనీ కోరారు. అనంతరము వైసిపిపార్టి కార్యలయంలో బిజెపి ఎస్సీమోర్చా జిల్లాఉపాద్యక్షుడు ఈతలపాక నూకరాజుతోపాటు ఇరవైమందికార్యకర్తలువైసిపితీర్ధము పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో బండారు రామారావు, గెడ్డంఉమ, పైల హరేష్, సిరపురపుఅయ్యబాబు, పైలనరేష్, అదికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములకు స్వర్ణపుష్పార్చన



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సీతారాములకు స్వర్ణపుష్పార్చన జరిగింది. దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్వర్ణపుష్పాలతో అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజ వల్లి దంపతులు, నాగరత్నమ్మల చేతుల మీదుగా పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో సీఈఓ టిఎల్ఎన్ మూర్తి, పరి పాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER FORUM-1 AT VISAKHAPATNAM**
**C.C.15/2019**

**Between :**
**D.V.Tirupathi Raju ...Complainant**
**And:**
**Religare Health Insurance Company Ltd.**
**and another ...Opposite Parties**
**To**
**Opposite Party-1**
**Religare Health Insurance Company Ltd**
**Flat No.204, 1st Floor, D/No.47-15-10,**
**Vrc Complex, Rajadhi Marg, Near R.T.C. Complex,**
**Dwaraka Nagar, Visakhapatnam-16.**

**NOTICE**

Please take notice that the above named complainant filed the above case against you for grant of compensation before the Honourable District Consumer Forum and the same was posted to **23-04-2019** for your appearance either in person by an authorized representative at **10.30 A.M.** before the Honourable District Consumer Forum-1, Visakhapatnam, failing which the matter will be decided in your absence.

**(As per the order of the Honourable District Consumer Forum-1, Visakhapatnam)**

**N.Vasant Kumar,**
**Advocate,**
**D.No.58-10-3, Karasa,**
**N.A.D.Post, Visakhapatnam-9**
**Cell No.9948161072.**

### టీడీపీ నుండి భారీగా

## వైసీపీలోకి చేరికలు



పరవాడ : పరవాడ మండలము వాడచీపురుపల్లి పంచాయితీ పరిధిలోగల దళాయి పాలెం, గోలుసువానిపాలెం, చీపురుపల్లి, శెట్టి బలిజ కాలనీకి చెందిన తెలుగుదేశంపార్టికి చెందిన నాయకులు బురదరాజు ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరు అందరికీ పెందుర్తి వైసిపి అభ్యర్థి అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పార్టీ కండువాలు కప్పిపార్టిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి అప్పలరాజు, దొడ్డి నూకరాజు, కుప్ప నూకరాజు, కుప్ప తాత రావు, కుప్ప లోవరాజు, కుప్ప అప్పలరాజు, దొడ్డి వనములు, పంది శ్రీను వాసురావు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం

పెద్దాపురం: ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న సందర్భంగా పోటీలో ఉ్న పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. ప్రధానంగా అధికారపార్టీ తెలుగుదేశం అభ్యర్థి చినరాజప్ప బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచారంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. నియోజకవర్గంలో పెద్దాపురం, సామర్లకోట, మండలంలో పలు ప్రాంతాలలో గల సెంటర్లలో పార్టీ ప్రచారానికి ముమ్మరంగా కార్యకర్తలను సమీ కరించడంతో ప్రచారవాహనాలతో నియోజకవర్గం మారు మ్రోగుతున్నది.

వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థిని తోట వాణి కూడా నియోజకవర్గంలో పలు గ్రామాలలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆమె కుమార్తె కూడా ప్రచారంలో పెద్దాపురంలో పలు ప్రాంతాల ఓటర్లను కలిసి వైయస్‌ఆర్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేస్తున్నారు.

జనసేన పార్టీ కార్యకర్తలు పెద్దాపురం భారీగా ర్యాలీ నిర్వహించి ప్రచారంలో నిమగ్నమైనారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలో గల అన్ని గ్రామాలను కలుపుకుంటూ ప్రజలను ఆకర్షిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఇక బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు ప్రచారం నామమాత్రంగా కొనసాగుతున్నది. కార్యకర్తలను ఆకర్షించడానికి మైకులతో కూడా వాహనాలను పట్టణంలో ప్రచా రం నిర్వహిస్తున్నారు. మొత్తం మీద పెద్దాపురం పట్టణ ప్రచారాల హోరుతో మారుమ్రోగడం జరుగుచున్నది.

## మోటారు బోట్ల చేపల వేటపై నిషేధం

విజయనగరం: సముద్ర జలాల్లో మెకనైజడ్, మోటారుబోట్లు ద్వారా అన్ని రకాల చేపలు, రొయ్యలల వేటలను ఈనెల 15వ తేదీ నుంచి నిషేదించడం జరిగిందని జిల్లా మత్సశాఖ ఒక ప్రకటనలో తెలిపింది

. ఈ నిషేదం సాంప్రదాయ బోట్లకు వర్తించదని స్పష్టం చేసింది. చేపలు, రొయ్యల సంతోనోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరిక్షించడం, వాటి సంఖ్యను పెంచడం సంసద సుస్థిరతను సాదించడం ఉద్దేశ్యమన్నారు.

## ఒత్తిడికి గురికావద్దు: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



విజయనగరం : ఎన్నికలు విధులు నిర్వహించే పి.ఓ, ఇపిఓ, ఓపిఓ లు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ సూచించారు. ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. బి.ఎల్.ఓ లపూర్తి సహహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. పోలింగ్‌కు ముందుగానే మాక్ పోల్ నిర్వహించా లన్నారు. ఆరు అంశాలు జాగ్రత్త గమనించాలని తెలిపారు. సి.ఆర్.సి అనే మూడు అక్షరాలు గమనిం చాలన్నారు. మాక్‌పోల్‌లో కనీసం 50 శాతం ఓట్లు పోల్ అయ్యాక క్లోజ్ బటన్ నొక్కాలని, ఓట్ల ఫలితం కోసం రిజల్ట్ బటన్ నొక్కాలని తద్వారా ఇ.వి.పాట్లో ఉన్న సిప్పులు సరిచూసి ఆ స్లిప్పుల వెనుక మాక్ పోల్ స్లిప్ అని స్టాంప్ ముంరదించాలని తెలిపారు. మాక్ పోల్ యూనిట్ కంట్రోల్ యూనిట్ నుండి తొలగించడానికి క్లియర్ బటన్ నొక్కాలని తద్వారా పోలింగ్ ఏజంట్లకు ఇక కంట్రోల్ యూనిట్లో ఓట్లు లేవని స్పష్టం అవుతుందని వివరించారు. తదుపరి సరిగ్గా 7.గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. ప్రతి గంటకు పోలింగ్ శాతం ఇవ్వాలని ప్రతి ప్రిసిడింగ్ అధికారి ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబరు, సెక్టార్, రూట్ అధికారుల నెంబర్లతో పాటు బి.ఎల్.ఓ నంబరు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## స్వరామృతం పంచిన గాయకులు

**- ముగిసిన మూడు రోజుల గాన కళావైభవం - హాజరైన సియు విసి జి.ఎస్.ఎన్.రాజు**

విశాఖపట్నం : నగరానికి చెందిన విశాఖ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో మూడు రోజులపాటు విశాఖ కళాసంస్థలు గాన కళావైభవం పేరిట నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరి సోమవారం సాయంత్రం స్వరామృతధారలు కురిపించింది. మెలోడి సత్యన్నారాయణ సారథ్యంలో జరిగిన ఈ వేడుకల్లో జయలక్ష్మి పాడిన నీలీల పాడెద దేవా.., చెన్నా తిరుమల రావు, ఎం.రమణి కలిసి గానం చేసిన పొరుగింటి మీనాక్షమ్మను చూశారా, పి.సూర్యకుమారి పాడిన కలలు గన్న రాధా.., ఎం.మాధవరావు, శ్రీదేవి పాడిన చినుకులారాలి, సిహెచ్.వి.సత్య న్నారాయణ పాడిన కుంతీ కుమారి, మహమ్మద్‌ఖాన్, సి.వి.రాజేష్‌లు పాడిన జాబిల్లి చూసేను నిన్ను నన్ను, ప్రభాకర్, శ్రీదేవి పాడిన నేడే తెలిసింది, సుబ్రహ్మణ్యం, జగదాంబ పాడిన జివ్వుమని కొండగాలి, భయ్యా శ్రీనివాస్, రత్నకుమారి పాడిన ఒక్క క్షణం, జి.ఎ.ఆర్.రెడ్డి, అంజలి పాడిన ఎవరు నీవు నీ రూపం గీతాలు చక్కగా ఆలపించి ఆహూతుల మదిని దోచారు.

**సంగీతానికి సాధనే సోపానం : జి.ఎస్.ఎన్.రాజు**

తొలుత ముఖ్య అతిథిగా హాజరైన సెంచూరియన్ విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ సృష్టిలో సంగీతమంతా మంచిదేనని, రాగాలు మేళవింపు ప్రజంటేషన్‌లో మార్పులుండవచ్చని అన్నారు. సంగీతానికి శృతి, లయ ఎంతో ప్రదానమని సాధన చేస్తే ఎవ్వరైనా పాడొచ్చని సూచించారు.

కళాకారులందరికీ తర్ఫీదునిచ్చి పాడిస్తూ అందరినీ అలరిస్తున్న నిర్వాహకులను అభినందించారు. వికసం గౌరవా ధ్యక్షులు కొణతాల రాజు మాట్లాడుతూ కళలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ మెలోడి సత్యనారాయణ, ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, న్యాయవాదులు ఎం.మాధవ రావు, ఎం.ఎస్.మాధవ్, జె.ఎం.ఆర్.నెహ్రూ, తిలక్ పట్నాయక్, సన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగు కేంద్రాల వద్ద స్ట్రాంగు రూంల పరిశీలన

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్



విజయనగరం: సార్వత్రిక ఎన్నికల అనంతరం ఈ.వి.ఎం.లను తరలించే నుస్ట్రాంగు రూంలను జిల్లా ఎస్పీఎ.ఆర్. దామోదర్ మరియు ఎన్నికల పరిశీలకులు ఆనంద కుమార్ వర్మ ఆదివారం పరిశీలించారు. విజయనగరం పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజక వర్గాల ఈ.వి.ఎం.లను తరలించే పోలీసుశిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఎన్నికల పరిశీలకులు ఆనంద కుమార్ వర్మ పరిశీలించారు.పోలీసు శిక్షణ కేంద్రంలో కౌంటింగు నిర్వహించే గదులను, ఈ.వి.ఎం.లను భద్రపరిచే స్ట్రాంగు రూంలను మరియుఅదనపు గదులను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించారు. అనంతరం, జె.ఎన్.టి.యు, లెండీ ఇంజనీరింగు కళాశాల, మహారాజా ఇంజనీరింగు కళాశాల ప్రాంగణాలను, స్ట్రాంగు రూంలను, అదనపు గదులను పరిశీలించారు. ఎన్నికల కౌంటింగు సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, స్ట్రాంగు రూంల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఎన్నికల పరిశీలకులు ఆనంద కుమార్ వర్మకు వివరించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ వెంట విజయనగరం డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, విజయనగరం పట్టణ 1వ పట్టణ సిఐ ఎర్రం నాయుడు, భోగాపురం సిఐ ప్రభాకర్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్.పార్టీ నాయకులు టీడీపీలోకి చేరిక



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు సమక్షంలో భీమిలి నియోజకవర్గ అభ్యర్థి శ్రీ సబ్బం హరి గారి ఆధ్వర్యంలో 19, 20వ వార్డులకు చెందిన 100మంది వై.ఎస్.ఆర్. పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరడమైనది. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా బి.సి.సెల్ కార్యదర్శి కాసరపు పెద ఎల్లాజి నాయకత్వంలో 100మంది కార్యకర్తలు సబ్బం హరి కార్యాలయంలో చేరారు. ముందుగా స్థానిక బోయవీధి మత్స్యకారుల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి సదురుపట్టు కి, రామాలయం, వీర హనుమాన్ ఆలయం మరియు మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వందలాది మందితో భీమిలి మెయిన్ రోడ్డు నందు భారీ రాలీ నిర్వహించి సబ్బం హరి కార్యాలయముకి చేరుకున్నారు. బోయవీధి సామాజిక భవనం వరకు పార్టీ కార్యకర్తలు నాయకులతో పాదయాత్ర చేసి అనంతరం నియోజకవర్గ అభ్యర్థి సబ్బం హరి మాట్లాడుతూ నేను స్థానికంగా ఇక్కడే ఉంటానని మీకు ఏ సమస్య వచ్చినా నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, వాళ్ళు వీళ్ళు చెప్పినట్లు నేను చేయనని కేవలం పని చేయడం మాత్రమే తెలుసని చెప్పారు . కొత్తపేటలో ఉన్న ప్రతీ ఇంటికి ఎల్.పి.సి. లు ఇప్పించే బాధ్యత నాదని, బీచ్ రోడ్డు బాధితులకు ముఖ్యంగా మత్స్యకారులకు ఏ ఆపద వచ్చినా నేను గుండెల్లో పెట్టుకొని చూసు కుంటానని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా 24/7 నేను నా గ్యారేజి మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రతీ కుటుంబానికి ఎదో ఒక రూపంలో సహకారం అందించారని అందుకే రాబోయే ఎన్నికల్లో మీ అందరూ తెలుగుదేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈరోజు పార్టీలో చేరిన వారిలో కొక్కిరి అప్పన్న, కొక్కిరి నూకరాజు, చింతపల్లి పైడిరాజు, కాసరపు సత్యారావు, తెడ్డు శ్రీను, అరసవిల్లి ఎల్లాజి, వాడమొదలు చిన్న ఆదెప్ప తదితరులు జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, చింతపల్లి నూకరాజు, కాసరపు ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

**In the Court of IV Additional Junior Civil Judge At Visakhapatnam**
**IA 24/19 OS 48/2019**

**Between :**
**K.Manikyala Rao ...Petitioner**
**AND**
**Vetcha Surya Rao ...Respondent**

**Notice Under Order V Rule 20,CPC**

**To, Respondent :**
**Vetcha Surya Rao, S/o.Late V.Chalapati Rao, Hindu, aged about 55 years, D.No:27-3-12, 2nd Floor, Beside Sri Kanthi Theater, Dykes tank Road, Visakhapatnam-530001.**

Please take notice that the above mentioned petitioner has filed the above mentioned I.A.against you for relief under order XV-A, CPC. The same stands posted to **10-04-2019** for your appearance. You are hereby directed to appear personally or through your advocate before the Hon'ble court at **10:30 A.M.** Failing which the matter will be heard and determined in your absence.

**(By order of the Hon'ble Court)**

Dt 04/04/2019

**M.K.Sitaramayya**
**M.S.Venkatesh**
**M.K.Srinivas**
**Advocates**
**1st floor, Subhadra Commercial Complex, Boudara Road, Visakhapatnam-530001**
**Ph:2566023/2526231/9866668494**

**In the Court of IV Additional Junior Civil Judge At Visakhapatnam**
**OS 48/2019**

**Between :**
**K.Manikyala Rao ...Plaintiff**
**AND**
**Vetcha Surya Rao ...Defendent**

**Summons Under Order V Rule 20,CPC**

**To, Defendent :**
**Vetcha Surya Rao, S/o.Late V.Chalapati Rao, Hindu, aged about 55 years, D.No:27-3-12, 2nd Floor, Beside Sri Kanthi Theater, Dykes tank Road, Visakhapatnam-530001.**

Please take notice that the above mentioned Plaintiff has filed suit against you for eviction and recovery of arrears of rent. The same stands posted to **10-04-2019** for your appearance. You are here by directed to appear personally or through your advocate before the Hon'ble court at **10:30 A.M.** Failing which the matter will be heard and determined in your absence.

**(By order of the Hon'ble Court)**

Dt 04/04/2019

**M.K.Sitaramayya**
**M.S.Venkatesh**
**M.K.Srinivas**
**Advocates**
**1st floor, Subhadra Commercial Complex, Boudara Road, Visakhapatnam-530001**
**Ph:2566023/2526231/9866668494**

**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE: VISAKHAPATNAM.**
**O.S.579/2018**

**Between :**
**State Bank of India, RACPC-II, situated at NAD Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**
**And:**
**1.Sri. Ruttala Bharat Kumar**
**2.Sri.Ruttala Srinivasa Rao ...Defendants.**

**Notice to Defendants**

**To)**
**Sri.Srinivasa Rao, F/o.Bharat Kumar, Hindu, aged about 53 years, D.No.5-116, Mangalapalem, Duvvada, Visakhapatnam-530046.**

Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.1,17,850/-(Rupees One lakh Seventeen Thousand Eight Hundred and Fifty Only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **15-04-2019 at 10.30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

Visakhapatnam.
Date: 07-04-2019

**A.PRASADA RAO**
**Advocate**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: VISAKHAPATNAM.**
**O.S. 438/2017**

**Between :**
**Bank of Baroda**
**Seethammadhara Branch**
**Visakhapatnam. ...Plaintiff**
**And:**
**1).Sri. Savarapu Venu Gopala Rao**
**2).Sri.Lanka Syamala Rao ...Defendants.**

**Notice to Defendants**

**To)**
**1)Sri.Savarapu Venu Gopala Rao, S/o.Tataiah, aged about 63 years, residing at Flat No.104, P.V.G.Towers, North Extension Layout, Radha Krishna Nagar, Seethammadhara, Visakhapatnam-13.**
**2) Sri.Lanka Syamala Rao, S/o.Kondala Rao, residing at Flat No.3, Vijaya Sai Enclave-1, Near Balaji public School, Gopalapatnam, Visakhapatnam.**

Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.69,741-00/-(Rupees Sixty Nine Thousand Seven Hundred and Forty one only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **25-04-2019 at 10.30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

Visakhapatnam.
Date: 07-04-2019

**A.PRASADA RAO**
**Advocate**
**Visakhapatnam.**

భీమునిపట్నం స్థానిక గొల్లవీధిలో వైకాపా పార్టీ నుండి డబ్బులు పంపిణీ చేస్తున్న మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం కు చెందిన కామిరెడ్డి బైరం నాయుడు ఓటరు జాబితా వై సీ పీ క ర పత్రాలు తో పాటు 41500 నగదుతో పోలీసులు పట్టు కున్నారు నిందుతుని అరెస్ట్ చేశారు అలాగే అతని వద్ద వున్న బై క్ నీ కూడా సీజ్ చేశారు.



## వై.సీ.పీకి మద్దతు తెలిపిన నియోజకవర్గ శెట్టిబలిజలు

### -అండగా ఉంటామన్న పెండెం దొరబాబు, వంగా గీత



పిఠాపురం : వై.సీ.పీకి పిఠాపురం నియోజకవర్గ శెట్టిబలిజల మద్దతు లభించింది. స్థానిక సూర్యరాయ గ్రంధాలయ హాలు నందు నియోజకవర్గ శెట్టిబలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే అభ్యర్థి పెండెం దొరబాబు, ఎంపీ అభ్యర్థి వంగా గీత పాల్గొన్నారు. ఈసంధర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ టి.డి.పి ప్రభుత్వ పాలనలో శెట్టిబలిజలు అణగద్రొక్కబడ్డారని, అందరికీ న్యాయం చేస్తామని ప్రచారం చేసి ఓట్లు వేయించుకున్నారని, కాని గద్దెనెక్కాక ఎవరికి మేలు చేసారో అందరికి తెలుసన్నారు. జగన్ బి.సీ డిక్లరేషన్ ప్రకటించారని, ఈడిక్లరేషన్ ద్వారా బి.సీలకు మేలు జరుగుతుందని తెలిపారు. అందువలనే తామంతా వై.సీ.పీకి మద్దతు తెలుపుతున్నామన్నారు. వై.సీ.పీ ఎమ్మెల్యే అభ్యర్థి పెండెం దొరబాబు మాట్లాడుతూ బి.సీలంతా జగన్ వెంటే ఉన్నారని, జగన్ అభ్యర్థిగా చెబుతున్నానని మీఅందరికి ఏకష్టమొచ్చినా తోడుగా, అండగా ఉంటానని తెలిపారు. మద్దతుగా నిచినందుకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఎంపీ అభ్యర్థి వంగా గీత మాట్లాడుతూ జగన్ మాట తప్పని నాయకుడని, ప్రకటించిన పథకాలన్నీ అన్ని వర్గాలకు మేలు చేస్తాయన్నారు.అందరికి అందుబాటులో ఉంటానని, మద్దతు తెలిపిన శెట్టిబలిజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుమారు 250 మంది నాయకులు పార్టీలో చేరారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న జనసేన



యు :కొత్తపల్లి:కొత్తపల్లి మండలంలో అమీనాబాద్ గ్రామాల్లో జనసేన నాయకులు తెలగ0శెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు నడుము ప్రచారం నిర్వహించారు . పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మాకినీడి శేషకుమారి ఈ ప్రచారంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మత్స్యకార , చేనేత , ఎస్సీ వెనకబడిన వర్గాల వారందరికీ ఆదుకునేందుకు పార్టీని స్థాపించినట్లు ఆమె పేర్కొన్నారు . దేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి ఎంతోమంది రాజకీయ నాయకులు ప్రజల దగ్గర ఓట్లు దండుకుని అధికారాన్ని చేలా ఇస్తున్నారే తప్ప పేద ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆమె ఎద్దేవా చేశారు జనసేన మేనిఫెస్టో ని వివరిస్తూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని ఆమె తెలిపారు . మోసపూరిత వాగ్దానాలు నమ్మి విలువైన మీ ఓటును వ ృధా చేయవద్దని ఆమె కోరారు . ఈ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు ముద్రను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి వలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కురుమళ్ల రాంబాబు , తేప్పల పల్లి మల్లిబాబు , జనసేన కార్యకర్తలు , రాంబాబు , సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడుతున్న వార్డు అధ్యక్షులు :మజ్జి సోమేశ్

ములగాడ: తెలుగుదేశం పార్టీ మళ్లీ విజయం లోకి రావాలని పార్టీకి ఒక సైనికుడిలా పాటుపడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల్లోకి పార్టీ తీసుకువెళ్లి పార్టీ విజయానికి పాటుపడుతున్న వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ జీవీఎంసీ 49వ పరిధిలోగల మల్కాపురం పురవీధుల్లో విస్త ృత ప్రచారాన్ని వార్డ్ లో విస్త ృత ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివ ృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు సైకిల్ పై వేసి పార్టీని విజయ లోకి తీసుకొని రావాలని ఇదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు గెలిపించాలని ఇంకా ఎన్నో అభివ ృద్ధి పనులు జరగాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి పొలిరెడ్డి శ్రీ లక్ష్మి నిలాపు జోగిబాబు ఉరుకుటి పైడిరాజు కామరాజు ఉరుకుటి మురళి సర్వసిద్ధి శ్రీనువాసురావు అధిక శాతం మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

## రత్నగిరిపై శ్రీ సీతారాముల వారి కళ్యాణ పందిరి రాట ప్రారంభం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు క్షేత్ర పాలకులుగా పిలవబడుచున్న శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి. సత్యనారాయణ గారి ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ శ్రీ సీతారాముల వారి పెండ్లి పందిరి రాట వేసారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణా ధికారి ఎం.వి సురేష్ బాబు,ఏసి.ఈరంకి. జగన్నాధరావు,పిఆర్వో తులా. రాముడు, సూపరింటెం డెంట్ గొల్లు.సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మినారాయణ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి అన్నవరం దేవస్థానంలో విశేష సేవలు అందించిన యేడిద. లక్ష్మినారాయణ గారి జాపకార్ధము ఆయన సతీమణి శ్రీమతి నాగమణి,కుమార్తె అన్నవరం దేవస్థానం ఏఈవో శ్రీమతి బ్రమరాంబను కలసి రూ.1,01,116/- విరాళాన్ని దేవస్థానం ఈవో ఎం.వి.సురేష్ బాబుకు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జూన్ 22 వ తేదీన అన్నదానం జరిపించవలెనని కోరారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో దాతలను అభినందించారు.

## వైకాపాకు ఐఎన్‌టీయూసీ మద్దతు: మంత్రి



విశాఖపట్నం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐఎన్‌టీయూసీ మద్దతు ప్రకటించినట్లు స్టీల్ ఇంటక్ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ చెప్పారు. సోమవారం సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి 3700 కిలోమీటర్ల దూరంలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారని రాష్ట్ర ప్రజలు ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. రాష్ట్రానికి దశ, దిశ రావాలంటే వైకాపాను గెలిపించాలని పిలుపునిచ్చారు. విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.వి.వి.సత్యనారాయణ, గాజువాక అభ్యర్థి తిప్పల నాగిరెడ్డికి అపూర్వ విజయం తెచ్చిపెట్టేందుకు కార్మికులు గట్టిగా పనిచేస్తున్నారని చెప్పారు. విశాఖపట్నం లోక్‌సభ కాంగ్రెస్ టిక్కెట్ తనకు కేటాయించాలని ఏఐసీసీని కోరినప్పటికీ ఫలితం లేకపోయిందని రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి అడ్డుకున్నారని అందుకు ఆయన తగు మూల్యం చెల్లించుకోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్తిగా తుడుచుకుపెట్టుకు పోయిందని అన్నారు. దివంగత రాజశేఖరరెడ్డితో తనకు ఉన్న అనుబంధం మేరకు జగన్మోహనరెడ్డి సమక్షంలో ఇటీవల వైకాపాలో చేరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక నేతలు వై.మస్తానప్ప, బి.ఎన్.రాజు, రేజేటి అప్పారావు, సంపూర్ణం, ఎం.ఎన్.రెడ్డి, కర్రి దాలినాయుడు, ఎస్.కె.ఎం.డి.రఫి పాల్గొన్నారు.

## కళాశాల స్థలం కబ్జాకు కొండబాబు యత్నం

### సర్వే చేయడానికి వెనుకాడుతున్న అధికారులు



కాకినాడ రూరల్: తమ భూమిని రెవెన్యూ రికార్డ్‌లలో నమోదు చేయకుండా కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వారి కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన ఆకుల గోపయ్య ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఆకుల విజయ వర్ధన్ ఆరోపించారు. తన తండ్రి ఆకుల శ్రీరాములు 2007 వ సంవత్సరం నుంచి 2009 వరకూ సర్వే నెంబర్ 1837,1838లో సుమారు 9ఎకరాల భూమిని యాళ్ళ కుటుంబం నుంచి కొనుగోలు చేసామని తెలిపారు.

ఈ భూమికి సంభవించి నమోదు కోసం నగరపాలక సంస్థ చుట్టూ గత మూడేళ్ళుగా తిరుగుతున్నా అధికారులు నమోదు చేయడం లేదని ఆవేదన చెందారు. అసలు విషయానికి వెళితే...స్థానిక శాసనసభ్యుడు వారి కుటుంబ సభ్యులకు తమ భూమిని ఆనుకుని ఆర్ఎస్ నెం: 230/1 సర్వే నెంబర్‌లో 47 ఎకరాలు భూమి ఉందని ప్రభుత్వ రికార్డ్ లలొ కూడా 47 ఎకరాలు ఉంది. అయితే వనమాడి కుటుంబ సభ్యులు మాత్రం 57ఎకరాలుగా డాక్యూమెంటును చూపిస్తున్నారు. మిగతా 10ఎకరాలను తమ భూమిగా చూపించే ప్రయత్నంలో భాగంగాఎఎస్ఆర్ సంస్థ కు చెందిన 9 ఎకరాల భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా తమ భూమిలో సరిహద్దు రాళ్ళు వేసారని విజయ్ వర్ధన్ అన్నారు. గత మూడేళ్ళుగా సర్వే కోసం అధికారుల కాళ్ల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా సర్వే చేయకుండా కాలయాపన చేసారని మేము విచారించగా శాసన సభ్యులు అధికారులను బెదిరించారని తెలిసింది. ఇదిలా ఉండగా కాకినాడ గంగాధర్ మ్యూజిక్ పార్టీకి చెందిన 23సెంట్ల భూమిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కబ్జా చేసినట్లు ఆ సంస్థకు చెందిన సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్, ఆర్.రాంబాబులు తెలిపారు. 23సెంట్లు ఆక్రమణకు గురైనట్లు ఆధారాల ద్వారా చూపించారు.

## తెలుగుదేశం పార్టీ తోనే ఏజెన్సీ అభివృద్ధి రాష్ట మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి దేవి



అనంతగిరి: మండల కేంద్రం అనంతగిరిలో సోమవారం నాడు తెలుగు దేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్య క్రమంలో రాష్ట మహిళా అధ్యక్షురాలు శోభ హైమావతి దేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముం దుగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలకు గిరిజనులకు అభ్యర్థించారు చంద్రబాబునాయుడు గారు మళ్లీ ముఖ్యమంత్రి అయితే పసుపు కుంకుమ పథకం మూడు సార్లు ఇస్తారని ఆమె తెలిపారు ఓటర్లందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు రాష్ట అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమనిఅలాగే కిడారి శ్రావణ్ కుమార్ కు ఓటు వేసి అసెంబ్లీ కు పంపించాలని ఆమె తెలిపారు అలాగే రాష్ట ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు మరియు పార్లమెంట్ అభ్యర్థి కిషోర్ చంద్రదేవ్ కు మద్దతుగా ప్రతి ఒక్కరు ఓటు ద్వారా ఆశీర్వదించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు కార్యదర్శి తరబడి ఆనందరావు రామున్నాయుడు జోగులు జన్ని అప్పా రావు తీుఖయిఎబముఖితీ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పారావు లక్ష్మణ్ చంద్రరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వీర మల్ల శివశంకరరావు ఎలసూరిజాని కేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల కేంద్రంలో పోటా పోటీగా వివిధ పార్టీల ప్రచారం



అనంతగిరి: పోటాపోటీగా అనంతగిరి మండల కేంద్రం సంతలో పార్టీలు ప్రచారం గడువు ముగుస్తుం డంతో వివిధ రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు మండల కేంద్రంలో సోమవారం నాడు వైఎస్ఆర్ పార్టీ నాయకులు ర్యాలీ చేపట్టారు రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో ర్యాలీ చేపట్టారు వైయస్సార్ కాలనీ సంత బయలు నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో అనంతగిరి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు శెట్టి ఆనంద్ అనంతగిరి మాజీ ఎంపీపీ శోభ వీరభద్రరాజు మిత్రుల కృష్ణ మధు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ జిల్లా స్థాయి నాయకులు లోకనాథం పాల్గొని సీపీఎం పార్టీకి కి మత ప్రచారం నిర్వహించారు సుత్తి కొడవలి నక్షత్రం నక్షత్ర గుర్తు కె ఓటు వేయాలని సంతకు వచ్చిన గిరిజనులను కోరారు ఈ కార్యక్రమంలో లో దీసరి గంగ రాజు మొసియా జనసేన కార్యకర్తలు నవీన్ మురళి కొండలరావు నవీన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరచండి



అనకాపల్లి: కేంద్రంలోను, రాష్ట్రంలో ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరచాలని, బిజేపీ పార్లమెంట్ అభ్యర్ది గండి వెంకటసత్య నారాయణ రావు (విక్రమ్), అసెంబ్లీ అభ్యర్థి పొన్నగంటి అప్పారావు సోమవారం గవరపాలెంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి, ఓటు వేసి గెలిపించాలని, ఓటర్లను అభ్యర్దిం చారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు అవినీతి గతి తప్పిన పాలనలో నిస్తేజంగా మారిన దేశంలో గొప్ప మార్పును తీసుకువచ్చారన్నారు. స్వాతంత్ర్య వచ్చాక ఇంతవరకు ఏ ప్రభుత్వం ఏ ప్రదాని, ఈ రాష్టానికి ఇవ్వనని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారన్నారు. స్దానిక నాయకులు వారి శ్వార్ధం కోసం హెూదా పేరుతో ఎంత దుష్ప్రచారం చేసిన ఆంధ్రప్రదేశ్ అభివృద్దే బిజేపి లక్ష్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు రైల్వే జోన్ రాష్టానికి 24 గంటల విద్యుత్ రాజదాని నిర్మాణానికి నిధులు విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి స్మార్ట్ సిటీలు విశాఖ చెన్నై మీదుగా పారిశ్రామిక కారిడాల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు మోడీ హాయంలో జరిగాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కమలం వికాసమే లక్ష్యంగా బిజేపీని గెలిపించాలని, అభివృద్ధిలో రాష్టాన్ని అత్యున్నత స్దాయికి తీసుకువెళ్లాలని కోరారు. బిజేపీ నాయకుడు కొణతాల అప్పలరాజు, నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో దార్ల వెంకటేశ్వరరావు, చలపతిరావు,అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలను అభ్యర్దులను గెలిపించాలి



అనకాపల్లి: పట్టణంలో 30 వ వార్డు లో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కాంద్రేగుల సత్యవతి తనయుడు డాక్టర్ యశ్వంత్ సోమవారం నిర్వహించారు. 11వ తేదీ జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి డాక్టర్ సత్యవతమ్మ ఎంపీగా , అమర్నాథ్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

తన తల్లి 20 ఏళ్లుగా వైద్య వ ృత్తిలో ప్రజాసేవకు అంకితమై ఉన్నారని , విద్యాధికులు గెలిపించుకోవడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని , ఒక్క సారి అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతర సేవలో అందుబాటులో ఉంటా రన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయడం ద్వారా మన రాష్ట్ర అభివ ృద్ధి జరుగుతుందని , ఆయ%జ%న ప్రవేశపెట్టిన నవరత్నాలు అమ్మఒడి పథకం ద్వారా పిల్లలను బడికి పంపించే ప్రతి తల్లికి అకౌంట్లో నేరుగా 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ సారి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దాడి భోగలింగం , బొడ్డడ శివ క ృష్ణ , మల్ల బొగలింగం , గోపి ,వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా పూర్తి మద్దతు ఎం వి వి కే......



విశాఖపట్నం : తమ పూర్తి మద్దతు విశాఖ లోక్ సభ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ కే అన్నారు స్టీల్ ప్లాంట్ కార్మికులు ...సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యం లో స్టీల్ ప్లాంట్ లో మెయిన్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో ఎం వి వి పాల్గొని మాట్లాడారు. 60 వేల మంది స్టీల్ ప్లాంట్ కార్మికుల పరిచయ వేదికలో పాల్గొన్న ఎం వి వి , అక్కడ పలు అంశాలను ప్రస్తావించారు. తనను ఎం. పి అభ్యర్థి గా గెలిపిస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించేలా పార్లమెంట్ లో తన గళం వినిపిస్తానన్నారు..ఇప్పటికే నీటి సమస్య , గనుల కొరత ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. అంతే కాకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎన్ .ఎం.టి.సి లో విలీనం చేసి తద్వారా సొంత గనుల కొరతను తీరుస్తామన్నారు. అంతకు ముందు రోడ్ షో లో పాల్గొన్న ఎం వి వి కార్మికులకు అండగా ఉంటామని మరో మారు హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు గంటా కామరాజు, వై ఎస్ ఆర్ టి యు సి స్టీల్ ప్లాంట్ ప్రధానకార్యదర్శి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు..

# వై కా పా కు మద్దత్తు తెలిపిన క్రైస్తవ సోదరులు



విశాఖపట్నం : 39 మరియు 40 వార్డులకు చెందిన క్రైస్తవులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి మద్దత్తు తెలుపుతూ సోమవారం మద్రిపాలెం వుడా లేవుట్ లో గల లలిత డిలైట్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కె కె రాజు యువసేన నాయకులు జి ఆర్ ఎస్ స్వరూప్, క్రైస్తవ మత పెద్దలు ఆర్ జె రోనాల్డ్, పి రాజ్ పురుషోత్తం, రమేష్, ఫాస్టర్స్ ఫ్రాన్సిస్, బెంజమాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వరూప్ , రోనాల్డ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైస్సార్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజును ఎమ్ పి అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ ను గెలిపించుకోవాలని కావున ప్రతి ఒక్కరూ తమ ఇచ్చిన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు.

**వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక**

సోమవారం మద్రిపాలెం వుడా లేవుట్ లో గల లలిత డిలైట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశం లో 200 మంది క్రైస్తవ సోదరులు పార్టీ లో చేరారు వీరందరికి కె కె రాజు యువసేన నాయకులు స్వరూప్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడుతున్న వార్డు అధ్యక్షులు :మజ్జి సోమేశ్



ములగాడ: తెలుగుదేశం పార్టీ మళ్లీ విజయం లోకి రావాలని పార్టీకి ఒక సైనికుడిలా పాటుపడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల్లోకి పార్టీ తీసుకువెళ్లి పార్టీ విజయానికి పాటుపడుతున్న వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ జీవీఎంసీ 49వ పరిధిలోగల మల్కాపురం పురవీధుల్లో విస్తృత ప్రచారాన్ని వార్డ్ లో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు సైకిల్ పై వేసి పార్టీని విజయ లోకి తీసుకొని రావాలని ఇదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు గెలిపించాలని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు జరగాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి పాలిరెడ్డి శ్రీ లక్ష్మి నిలాపు జోగిబాబు ఉరుకుటి పైడిరాజు కామరాజు ఉరుకుటి మురళి సర్వసిద్ధి శ్రీనువాసురావు అధిక శాతం మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్.... పవన్ రాకతో వేడెక్కిన రాజకీయం



అనకాపల్లి ... వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనకాపల్లి రాకతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఆదివారం ఇద్దరు నేతలు అనకాపల్లిలో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వీరిని తిలకించేందుకు వీరి ప్రసంగాలు వినేందుకు ప్రజలు పోటీ పడ్డారు. పెద్ద ఎత్తున జనం విచ్చేసారు. నెహ్రుచౌక్ జంక్షన్ సమీపంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద, జగన్మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. అనకాపల్లి సమస్యలను ప్రస్తావించారు. సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ మూడునాళ్ల ముచ్చటగా ముగిసిందని.... విశాఖ డెయిరీ పేరుతో తెలుగుదేశం అభ్యర్థి ఆనంద్ ఆయన తండ్రి కోట్లుకు పడగలెత్తారని, ధ్వజమెత్తారు. ఈ విమర్శలకు పెద్ద ఎత్తున స్పందన లభించింది. అసెంబ్లీ అభ్యర్థి అమర్‌ను, ఎంపీ అభ్యర్థి సత్యవతిని కార్యకర్తలకు అభిమానులకు పరిచయం చేసారు. అక్కడితో ఆగకుండా రత్నాకర్‌ని కూడా తన గుండెల్లో పెట్టుకుంటానని చేసిన ప్రకటనతో సభ హర్షద్వానాలతో మారుమ్రోగింది. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. దాడి జయవీర్, పార్టీ సీనియర్ నాయకురాలు వరుదు కళ్యాణి తదితరులు ప్రసంగించారు. మండుటెండలు సైతం లెక్కచేయకుండా, అభిమానులు తరలిరావడంతో వైసీపీలో మంచి జోష్ నెలకొంది. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన సభలో ప్రసంగించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించారు. పరుచూరి భాస్కరరావును, చింతల పార్ధశారదని గెలిపించాలని, అభ్యర్దించారు. వచ్చిన స్పందనతో రెండు పార్టీల కార్యకర్తలలో మంచి ఉత్సాహం నెలకొంది. ఏది ఏమైనా తెలుగుదేశంపార్టీ శ్రేణుల్లో డీలా నెలకొంది. ఇద్దరి పర్యటనతో ఒక్కసారి రాజకీయం వేడెక్కింది అనడంళో సందేహం లేదు.

# పాలనలో మోదీ ప్రభుత్వం విఫలం

**- తెలంగాణ రాష్ట్రంతో కేసీఆర్ కుటుంబానికే లబ్ధి - ఏఐసీసీ కార్యదర్శి శ్రీనివాసకృష్ణన్**

మంచిర్యాల : ఎన్‌డీఏ అయిదేళ్ల పాలన పూర్తిగా విఫలమైందని, కేవలం కార్పొరేట్ వ్యాపారులకే లాభం చేకూర్చారని ఏఐసీసీ కార్యదర్శి శ్రీనివాసక ృష్ణన్ ఆరోపించారు. పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా ధైర్యం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నేర వేర్చారని పేర్కొన్నారు. మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని పీఎస్సార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపా మతవిద్వేషాలను రెచ్చగొడుతుందని ఆరోపించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరుగు తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలుచేస్తామన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందుతారని, పెద్దపల్లి నియోజక వర్గ అభ్యర్థి డా.చంద్రశేఖర్‌కు ఓటువేసి పార్టీకి బలం పెంచాలని పిలుపు నిచ్చారు. ఇక్కడి సింగరేణి కార్మికులు, స్థానికుల సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఒకే దఫా చేస్తామన్నారు. రామ గుండంలో ఏడాదిలోగా మెడికల్ కళా శాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు పలు మండలాలకు చెందిన ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్‌రావు పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతి శ్రీనివాస్, కేవీ ప్రతాప్, మినాజ్, నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు

# 10 వార్డులో కె కె రాజు ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర నియోజకవర్గం లో గల 10 వార్డులో వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ్ల గణేష్ రెడ్డి అద్వర్యం లో ఉదయం సీతమ్మధార కె.ఆర్.ఎం కొలనిలో ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కె కె రాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వైస్సార్ పార్టీని గెలిపించాలని నేను ఈ ప్రాంతంలో నే గత 15 సంవత్సరాలుగా నివసిస్తూ వున్నానని నన్ను గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# బుల్లయ్య కాలేజ్ లో కె కె రాజు ఆత్మీయ సమావేశం



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో బుల్లయ్య కాలేజ్ లో అధ్యాపకులు, విద్యార్థులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, చదువుకున్న వారికి ఉద్యోగం కల్పించటం లో ఈ ప్రభుత్వం విఫలమైందని మళ్ళీ రాజన్న రాజ్యం రావాలంటే ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి మన జగనన్నను ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బుల్లయ్య కాలేజ్ ప్రిన్సిపల్ చక్రవర్తి, ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ దీపక్ చౌదరి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ స్వర్ణలత , నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు

# ప్రసారాల్లో దూసుకు వెళ్తున్న తెలుగుదేశం పార్టీ



ములగాడ: రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు ప్రచారంలో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కోరమండల్ సంస్థలు ప్రధాన కూడలి వద్ద సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని ప్రారంభించారు ఈ ప్రచారంలో గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారులు వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలో

ఎన్నో అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ హయాంలో చేసామని ఇంకా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలంటే మరల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఇదే విధంగా కార్మికులకు కనీస వేతనం అందే విధంగా యాజమాన్యాలతో కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి కనీస వేతనం అందించామని తెలుగుదేశం పార్టీ అధికారులకు వస్తే ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని ఆయన అన్నారు ఏప్రిల్ 11వ తేదీన మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని ఆయన కోరారు ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ముగి సూర్యనారాయణ కోరాడ శ్రీను టి ఎన్ టి సి నాయకులు నక్క లక్ష్మణరావు

గల్లా చిన్న అధిక శాతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞతగల ఎంపీని ఎన్నుకోండి

- దేశభక్తిగల జనసైనికులను గెలిపించండి
- విశాఖ అభివృద్ధికి వివి (జేడీ) లక్ష్మీనారాయణ సేవలు అవసరం
- భారీ ర్యాలీలో జనసైనికులు బొగ్గు శ్రీను, మురళీ (ఎన్ఆర్ఐ), డాక్టర్ రఘు



విశాఖ సిటీః దేశభక్తి, వృత్తిపట్ల అంకితభావం కలిగిన మాజీ ఐపిఎస్ అధికారి వీవీ (జేడీ) లక్ష్మీనారాయణను జనసేన పార్టీ తరపున విశాఖ ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవలసిన తరుణం ఆసన్నమైందని విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన ఎన్నికల పరిశీలకుడు బొగ్గు శ్రీను పిలుపునిచ్చారు. జేడీ లక్ష్మీనారాయణకు మద్దతుగా సోమవారం జనసైనికులతో కలిసి కంచరపాలెం జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శ్రీను మాట్లాడుతూ విద్యావేత్త, సామాజిక స్పృహ కలిగిన లక్ష్మీనారాయణ ఐపిఎస్ అధికారిగా దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎన్నో సాహసోపేతమైన కేసులను ఛేదించి దేశం మొత్తం గర్వించదగ్గ పోలీసు అధికారిగా గుర్తింపు పొందారన్నారు. అటువంటి వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛమైన సమాజ స్థాపన కొరకు మార్పు కోరుతూ జనసేన పార్టీలో విశాఖ ఎంపీ అభ్యర్థి బరిలో పోటీ చేయుచున్న తరుణంలో విజ్ఞత కలిగిన ఓటర్లందరూ వీవీ లక్ష్మీనారాయణకు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురళి (ఎన్ఆర్ఐ) మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ రంగుల ప్రపంచమైన సినీ రంగాన్ని వదిలి కోట్లాది రూపాయల ఆదాయాన్ని వద్దనుకుని విలాసవంతమైన జీవితాన్ని ప్రజలకోసం త్యాగం చేసి ప్రజా జీవితంలోకి వచ్చారని, అలాంటి మహోన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిని మనందరం గెలిపించుకోవలసిన సమయం ఆసన్నమైందని ఆయన కోరారు. డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారం కోసమో, ఆడంబరాల కోసమో, స్థాపించిన పార్టీ కాదని, మిగతా పార్టీల వలే అంగబలం, అర్ధబలం తమ అధినేతకు లేదని జనసేనకు ఉన్నదంతా ప్రజా బలమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివ అప్పారావు, దీనబంధు, విజయవాడ శ్రీను, గణేష్, పండా శ్రీను మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలే నన్ను గెలిపిస్తాయి

## ముత్తంశెట్టి ప్రచారంలో భారీ బైక్ ర్యాలీ



భీమునిపట్నం : భీమిలి మండలం అంతటా వైస్సార్సీపీ ఎం యల్ ఏ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) ద్విచక్ర వాహనాలలో ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలలో ర్యాలీలు నిర్వహించారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఆయనను గెలిపిస్తాయని పలువురు అభిప్రాయ పడ్డారు వైస్సార్సీపీకీ వోట్ వేసి అఖండ మెజారిటీ తో వైయస్ జగన్ ని సీఎం గా చేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. 11వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బ్యాలెట్ వరుస సంఖ్య 3 పై మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపంచాలని కోరారు ఆయన వెంట పార్టీ నాయకులు పెదబాబు, కొండబాబు, చెల్లేరు పైడప్పడు, వాసురాజు, బోణి అప్పలనాయుడు, నల్లబాబు, రఘునాథ్ రెడ్డి, మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4 వ వార్డ్ లో తేజస్విని ఎన్నికల ప్రచారం



మధురవాడ : మహావిశాఖ 4 వార్డ్ లో తేజస్విని ఎన్నికల ప్రచారం చేసారు తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా అమలు జరుగుతాయి అని అన్నారు .

బక్కన్నపాలెం, కొత్తూరు, రేవలపాలెం , గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు, టీడీపీ మేనిఫెస్ట్ అన్ని వర్గాలకి అనుకూలంగా ఉంది అని ముఖ్య మంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలు టీడీపీ అభ్యర్థులు ని గెలిపిస్తారని అన్నారు.

ఈ ప్రచారంలో శ్రీ భరత్ కుటుంబసభ్యులు, సింగర్ స్మిత , 4 వ వార్డ్ అధ్యక్షుడు మాన్యాల సోంబాబు, గోలగాని సన్యాసిరావు, వాండ్రసి అప్పలరాజు ,తమ్మినా శ్రీను ,జానకిరామ్ తదితరులు పాల్గున్నారు .

# ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెట్టారు



విశాఖపట్నం : వైజాగ్‌ను మెట్రో సిటీ, బొటానికల్ సిటీ చేస్తానని గొప్పలు చెప్పిన బాబు.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెట్టేశారని వైఎస్ షర్మిల మండిపడ్డారు. కంచరపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో 24వేల మంది ఉద్యోగులు ఉంటే.. ప్రస్తుతం నాలుగు వేల మందే ఉన్నారని తెలిపారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని ఉత్తర నియోజకవర్గం, పశ్చిమ నియోజకవర్గంలో షర్మిల రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఆమె కంచరపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ బాబు పాలనలో కొత్త ఉద్యోగాలు వస్తాయనకుంటే.. ఉన్న ఉద్యోగాలు పోతున్నాయన్నారు. విశాఖలో భూములను చంద్రబాబు తన బినామీలకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. భాగస్వామ్య సదస్సుతో ఇరవై లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు కనీసం ఒక్కటి కూడా రాలేదని ఎద్దేవా చేశారు. తీర ప్రాంత రహదారి ఏర్పాటు చేస్తానన్నారు అది కూడా చేయలేకపోయారని ఆమె దుయ్యబట్టారు.

### *మహానేత మరణాన్ని జీర్ణించుకోలేక 700మంది..*

'కుల, మత, ప్రాంతం, పార్టీలాంటి తేడా లేకుండా ప్రతి ఒక్క వర్గానికి మేలు చేసిన వ్యక్తి ఒక్క వైఎస్సార్ మాత్రమే. ప్రతి పేదవాడికి అండగా, ప్రతి రైతుకు ధైర్యంగా కలిగించేలా, ప్రతి మహిళకు భరోసా కలిగించేలా దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి పరిపాలన అందించారు. ఒక్క పైసా పన్ను పెంచకుండా గొప్ప పరిపాలన అందించిన రికార్డు వైఎస్సార్‌ది. అందుకే ఆయన చనిపోయినా కోట్ల మంది ప్రజల గుండెల్లో ఇంకా బతికే ఉన్నారు. ఆ మహానేత మరణాన్ని జీర్ణించుకోలేక 700మంది మరణించారు. కానీ, ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఎలా ఉన్నారు. వెన్నుపోటుకు, అబద్ధాలకు, అవినీతికి, అరాచకాలకు మారుపేరు బాబు. రైతు రుణమాఫీ అంటూ చేసిన మొదటి సంతకానికే దిక్కులేదు. డ్వాక్రామహిళలకు రుణమాఫీ చేస్తానన్నారు.

ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు. ఐదేళ్లు ఏమి చేయకుండా పసుపు కుంకుమ అంటూ భిక్షం వేస్తున్నట్లు ఇస్తున్నారు. ఎంగిలి చేయి విదిలిస్తున్నారు. అక్కా చెల్లెళ్లు మోసపోకండమ్మా. కేవలం? మహిళలను మభ్యపెట్టడానికి చంద్రబాబు డబ్బులు ఇస్తున్నారు.

విశాఖ నార్త్ నుంచి కేకే రాజును, దక్షిణం నుంచి ద్రోణంరాజు శ్రీనివాస్‌ను .. విశాఖ వెస్ట్ విజయ్ ప్రసాద్ మల్లాను.. ఎంపీ అభ్యర్థిగా ఎంవీవీ సత్యనారాయణను, అలాగే జిల్లాలో పోటీ చేయుచున్న 15మంది వైకాపా అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండ'ని ప్రజలను కోరారు.

# మురికివాడ నాకు మేడ.. నాలా మిగతా నాయకులు ఉండగలరా..?

- ఎంసీ కాలనీలో సవాల్ విసిరిన సీతారాం
- మురుగు కాల్వల పక్కన రాత్రి బస
- దోమలతో సావాసం.. బడుగులతో ఆత్మీయ సమావేశం

అనకాపల్లి : అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాం మిగిలిన అభ్యర్థులకు ఊహకందని రీతిలో సవాల్ విసిరారు. ఎఎంసి కాలనీలో ఆదివారం రాత్రి పర్యటన నిర్వహించిన ఆయన అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయారు. ఆ ప్రాంతంలో స్థానికులు కాల్వ గట్టు మీద ఇళ్లు కట్టుకుని నివసించడం, కాలనీ మొత్తం దోమల మయంగా ఉండడంతో సీతారాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా పాలన అంటూ ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ మీద మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఇలా ఇబ్బందులు పడుతుంటే ఎలాగోలా సమస్య పరిష్కారించడం చేతకాని నాయకులు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికల్లో ఓట్లు కొనడానికి సిద్ధమవుతున్న తరుణంలో వారిని ఏమని సంబోధించాలో అర్థం కావడం లేదన్నారు. తాను ఒక సామాన్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని, ఇలాంటి కష్టాలు తనకు తెలుసునని చెప్పారు. పైగా ఈ రోజు తాను ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న నేపథ్యంలో ఎవరికి పట్టినా పట్టకపోయినా ఆ సమస్య తన నియోజకవర్గం పరిధిలోనిది గనుక ఖచ్చితంగా దానిపై ద ృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఇకపోతే



అక్కడ ప్రజల కష్టానికి చలించిపోయిన సీతారాం రాత్రంతా అక్కడి ప్రజల మధ్య బస చేసి తన స్థానిక వాత్సల్యం చాటుకున్నారు. అనకాపల్లి నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్న నాయకులకు ఏ మాత్రం విలువలు ఉన్నా తనతో పాటు కాల్వల పక్కన, దోమలతో సావాసం చేస్తూ ఏఎంసీ కాలనీ వాసుల మధ్య గడపగలరా అంటూ సవాల్ విసిరారు. కొద్ది వ్యవధిలోనే సీతారాం విసిరిన సవాల్ దావాలనంలా నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాపించి పెద్ద చర్చనీయాంశమైంది.









• VIJAYABHANU - Visakhapatnam •
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విశాఖను పాలిథిన్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతా : లక్ష్మీ నారాయణ



భీమునిపట్నం : జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జెడి లక్ష్మీ నారాయణ భీమిలీ నెరెళ్ళవలస కాలనీలో గల భీమిలి నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల సందీప్ ప్రస్తుత నివాస గృహములో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మార్పుకోసం ప్రజలు జనసేన పార్టీని గెలిపిస్తారని, పార్టీ గాని వ్యక్తి గాని గెలవడం ముఖ్యం కాదని, ఓటర్ గెలవడం ముఖ్యమని ఏ ప్రజాస్వామ్యములో ఓటర్ గెలిస్తాడో అదే నిజమైన ప్రజాస్వామ్యం అని అంబేద్కర్ చెప్పారని అన్నారు. ఇతర పార్టీలు ప్రజలకు ఆశ చూపిస్తే జనసేన పార్టీ ఆశయాలు చూపిస్తోందని చెప్పారు. అదేవిధంగా జనసేన పార్టీ ఒక కుటుంబంఅని అభివర్ణించారు. నేటివరకు ప్రజాస్వామ్యంలో ఎం.ఎల్.ఏ, ఎం పి లు గెలుస్తున్నారని ఓటర్ గెలవడంలేదని ఏ రోజైతే ఓటర్ గెలుస్తారో ఆరోజే ప్రజా స్వామ్యం లో మార్పు వస్తుందని అన్నారు. ప్రస్తుతం జనసేన పార్టీ అభ్యర్థుల వద్ద ఆస్తుల తో కూడిన స్టాంప్ పేపర్స్ లేవని హామీలతో కూడిన స్టాంప్ పేపర్స్ మాత్రమే ఉన్నాయని తమ హామీలను స్కూల్ పిల్లలకు మూడు నెలలకొకసారి ఇచ్చే ప్రొగ్రెస్ కార్డులా తమ హామీలను తెలియపరుస్తూ ప్రజలకు అందజేస్తారని అన్నారు.

విశాఖను పలాతిన్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఈవిధంగా చెయ్యడం వలన ప్రజలు ప్లాస్టిక్ సంచులకు బదులు జ్యూట్ బ్యాగ్స్ వినియోగిస్తారనిల్ల, అందువలన కార్మికులకు ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని తెలియజేసారు. అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ ప్రజలు మార్పు ను కోరుకుంటున్నారని తన దగ్గర డబ్బులు లేవని ప్రజలు ఉన్నారని , అరాచక రాజకీయాలు స్వార్ధ రాజ కీయాలకు స్వస్తి చెప్పాలని అన్నారు.

నేటివరకు భీమిలీ నియోజకవర్గంలో అవంతి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు వారి ఆస్తులను అభివ ృద్ధి చేసుకున్నారు తప్ప, భీమిలి ని అభివ ృద్ధి చేయలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ , సీపీఎం, బి.ఎస్. పి పార్టీల నేతలు వామన మూర్తి, ఆర్.ఎస్.ఎన్ మూర్తి,అల్లు బాబూరావు జనసేన స్పోక్స్ పర్సన్ శ్రీధర్ మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాపర్ దొంగలు అరెస్ట్



భీమునిపట్నం : భీమిలీ, ఆనందపురం, పద్మ నాభం మండలాల్లో 2016వ సంవత్సరం నుండి 2018వ సంవత్సరం వరకు మూడు సంవ త్సరాలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి సుమారు 200 కేజీల కాపర్ దొంగిలించిన 1.మంగి సుధాకర్ రెడ్డి (34) 2.జామి దేముడు(33) లను భీమిలీ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ కె. మధుసూదనరావు మరియు అతని టీం తో చాక చక్యంగా పట్టుకొని వారి నుండి 140 కిలోల కాపర్ ను రికవరీ చేసినట్టు, క్రైమ్ ఏడిసిపి వి.సురేషబాబు భీమిలీ పోలీస్ స్టేషన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో విలేకరులకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముద్దాయి కొత్తవలస ప్రాంతానికి చెందినవాడని, 10వ తరగతి వరకు చదివి తండ్రి చేస్తున్న చెత్త వ్యాపారంలో చేదోడు వాదోడుగా ఉంటూ దుబారా ఖర్చులకు అలవాటు పడి డబ్బులు లేక ఈ కాపర్ వైర్ దొంగతనాలు మొదలుపెట్టాడని చెప్పారు. అతనిని 2017వ సంవత్సరం లో భీమిలీ పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో సెంట్రల్ జైల్‌కి కూడా పంపామని తెలియ జేశారు. జైల్ నుండి విడుదల అయిన తర్వాత తాను మకాం కొత్త వలసకు మార్చుకొని ముద్దాయి జామి దేముడుతో కలిసి భీముని పట్నం ,పద్మనాభం, ఆనందపురం మండలాలలో భీమిలీ క్రాస్ రోడ్ చిప్పాడ, రెడ్డిపల్లి, అనంతవరం, ముచ్చెర్ల, గంభీరం, కొత్తకలివాని పాలెం గ్రామాల్లో ఎవరూ లేని ప్రాంతాల్లో అనగా ఊరి చివరన పొలాల్లో గల ట్రాన్స్ ఫార్మర్ లని దొంగిలించి వాటి నుండి 200 కేజీల కాపర్ ను దొంగిలించారని వీటి విలువ సుమారు 9 లక్షలు ఉంటుందని తెలియజేశారు. వీరిద్దరూ 11 కేసుల్లో నిందితు లుగా ఉన్నారని అన్నారు. అయితే వీరిద్దరిని ఎంతో చాకచక్యంగా పట్టుకుని వారి నుండి 140 కిలోల కాపర్ ను రికవరీ చేసిన భీమిలీ సబ్ ఇన్స్పెక్టర్ పి.మధుసూదనరావు, మరియు వారి టీం ఎం. రమేష్, ఏ.నాగేంద్ర, వీరికి సహకరించిన జి.గోవిందరావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లను, ఏడీసీపీ వి.సురేషబాబు మరియు ఏసీపీ త్రినాథరావు అభినందించారు.

# శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు హుండీ ఆదాయం 10,65,లక్షలు



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా ఎండోమెంట్ కార్యనిర్వహణాకారి కీర్తి శ్రీనివాసరావు ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు,వెంకటేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో హుండిలలో ఉన్న నగదు ను తీసి లెక్కించారు. ఆదాయం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 86,653/- రూపాయలు అధికంగా వచ్చిందని ఆలయ ఈఓ కీర్తి శ్రీనివాస్ తెలియజేసారు. గత సంవత్సరం హుండీ ఆదాయం 4,63,109/- రూపాయలు, టికెట్ల ద్వారా 5,15,555/- కాగా మొత్తం 9,78,664/- అని, ఈ సంవత్సరం హుండీ ఆదాయం 4,37,256/- గాను, టికెట్ల ద్వారా 6,28,061/- ను, మొత్తం కలిపి 10,65,317/- అని చెప్పారు. పండగ విజయవంతంగా పూర్తవడానికి సహకరించిన పోలీస్ డిపార్ట్ మెంట్ కు, ఉత్సవ కమిటీ కి, ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఏషియన్ పెయింట్స్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం



అచ్యుతాపురం :సెజ్ లో గల ఏషియన్ పెయింట్స్ కంపినీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది .సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కంపినీలో గల పాలిమర్ బ్లాక్ లో పేలుడు సంభవించడంతో ఏమి జరింగిందో తెలియక కార్మికులు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదం జరగడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి .ప్రమాదం జరిగి న తరువాత కంపినీలో కి ఎవరని లోపలకి అనుమతించకపోవడంతో ఏమిజరిగిందో ఎవరకి తెలియలేదు .కాగా సంఘటన స్థలానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ,జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ ,వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబురాజు, టిడిపి నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, లాలం బాస్కరరావు, కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూంద్రపు అప్పారావు ,ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదం పై ఆరా తీశారు.

# వస్త్ర వ్యాపారులకు, చిరు వర్తకులకు అండగా ఉంటాము

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా



విశాఖపట్నం : వస్త్ర వ్యాపారులకు, చిరు వర్తకులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా ఇచ్చారు. విశాఖ దక్షిణం 26 వ వార్డు పూర్ణ మార్కెట్ పందు పుల్లల సందు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వస్త్ర వ్యాపారుల సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్త్ర వ్యాపారులకు చిరు వ్యాపారులకు వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవడం కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వస్త్ర వ్యాపారుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వేగంగా పరిష్కరిస్తానని అన్నారు.

పూర్ణామార్కెట్ లోని పండ్ల, వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు, చేపల వ్యాపారులు ఎమ్మెల్యే కు బ్రహ్మరథం పట్టారు. హారతులతో. ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో.. బొజ్జ అప్పారావు, తెడ్ల పుత్రయ్య, వానపల్లి సోంబాబు, గుంపిన అప్పలరాజు, గోవింద్ పాల్గొన్నారు.

# ప్రచారంలో జోష్ చూపిస్తున్న మళ్ల విజయప్రసాద్



ములగాడ: రానున్న రోజుల్లో రాజన్న పాలన రావాలంటే ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని మళ్ళ అన్నారు ఆయన చేస్తున్న ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం డాక్ యార్డ్ షిప్ యార్డ్ సంస్థ ప్రధాన గేటు వద్ద కార్మికులకు యాజమాన్య అధికారులకు రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుకే వేసి పార్టీని గెలిపించాలని ఆయన కోరారు ఈ ప్రచారంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఏయూకు 16వ స్థానం : వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రాయూనివర్శిటీ : కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ప్రతీ సంవత్సరం జాతీయ స్థాయిలో అందిస్తున్న ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్‌లో ఏయూ తన స్థానాన్ని మరింత మెరుగుపరచుకుంది. సోమవారం దేశ రాజధాని నూ దిల్లీలో ర్యాకింగ్‌లను విడుదల చేసారు. వీటి వివరాలను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలియజేశారు. ఈ సంవత్సరం ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్వ విద్యాలయాల విభాగంలో 16వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది 22వ స్థానంలో నిలవడా ఈ సంవత్సరం ఆరు స్థానాలను మెరుగు పరచుకుని 16వ స్థానంలో నిలచింది. విద్యాసంస్థల విభాగంలో (ఓవరాల్ ర్యాంకింగ్)లో 29వ స్థానాన్ని సాధించింది. గత ఏడాది 36వ స్థానంలో నిలవగా ఏడు స్థానాలను మెరుగు పరచుకుని ఈ సంవత్సరం 29వ స్థానానికి చేరుకుంది. కళాశాలల వారీగా పరిశీలిస్తే ఇంజనీరింగ్ కళాశాల 59వ స్థానాన్ని, ఫార్మశీ కళాశాల 34వ స్థానాన్ని, న్యాయ కళాశాల 15వ స్థానాన్ని, ఆర్కిటెక్చర్ విభాగం 11వ స్థానాన్ని సాధించాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభను చూపడం పట్ల వీసీ నాగేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషిచేసిన బోధన, బోధనేతర సిబ్బందిని ఆయన అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ హెూదాకు మద్దతిస్తాం

అగ్రస్థానంలో ఉన్నామని చెప్పారు. ఇవాళ విద్యుత్ ఉంటే వార్త కాదని.. పోతే వార్త అని ఆయన వ్యాఖ్యానించారు. వికారాబాద్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలనే డిమాండ్ ఉందని.. దీనిపై ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జీవో విడుదల చేస్తామని చెప్పారు.

తెరాస, వైకాపా 35 ఎంపీ స్థానాలు సాధిస్తాయి

ఆంధ్రాకు ప్రత్యేక హోదాకు తెరాస సంపూర్ణంగా మద్దతిస్తుందని స్పష్టం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని తెరాస ఎంపీలు ఇప్పటికే లోక్‌సభలో చెప్పారని.. ఇకముందూ సహకరిస్తారని వ్యాఖ్యానించారు. పోలవరం నిర్మాణానికి అడ్డుపడలేదని చెప్పారు. ఆంధ్రా ప్రజలు మంచోళ్లే.. కొంత మంది రాజకీయ నాయకులే కిరికిరి చేస్తున్నారు. మనం బతకాలె.. వాళ్లు కూడా బతకాలె అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు వంటి కిరికిరి వ్యక్తులతో తప్ప ఆంధ్రప్రజలతో మనకెప్పుడూ పంచాయతీ లేదు. హైదరాబాద్‌పై ఆయన శాపాలు పెడుతున్నారు. డిపాజిట్ కూడా రాకుండా చంద్రబాబు ఓడిపోతున్నారు. తెలంగాణలో కచ్చితంగా 16 ఎంపీ స్థానాలు సాధిస్తాం. తెరాస, వైకాపా కలిసి 35 ఎంపీ స్థానాలు సాధిస్తాయి అని కేసీఆర్ అన్నారు.

## పేద రైతులకు పింఛను..

నరేంద్రమోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ నేతలు రాజ్‌నాథ్ సింగ్, సుష్మాస్వరాజ్, అరుణ్‌జైట్లీ తదితరులు సంకల్ప్ పత్ర పేరిట మేనిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మేనిఫెస్టోలోని అంశాలను వెల్లడించారు.

130 కోట్ల మంది భారతీయుల కోరికలు, ఆకాంక్షలను సాకారం చేసేలా విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని రాజ్‌నాథ్ ఈ సందర్భంగా తెలిపారు. నవభారతాన్ని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. 6 కోట్ల మంది ప్రజల అభిప్రాయాలను సేకరించి ఈ దార్శనిక పత్రాన్ని తయారుచేశామని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం అవినీతిని అణిచివేసిందని రాజ్‌నాథ్ అన్నారు.

మేనిఫెస్టోలోని ప్రధానాంశాలివే..

రైతులకు పెద్దపీట..

కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఏటా రూ. 6000 ఆర్థిక సాయం

60ఏళ్లు నిండిన సన్న, చిన్నకారు రైతులకు పింఛన్ పథకం

వ్యవసాయ రంగానికి రూ. 25లక్షల కోట్ల కేటాయింపు

కిసాన్ క్రెడిట్ కార్డుపై లక్ష రూపాయల వరకు సున్నా వడ్డీతో రుణం

అందరి ఆమోదంతో మందిర నిర్మాణం..

రాజ్యాంగ విధివిధానాలకు లోబడి త్వరలోనే అన్ని వర్గాల ఆమోదంతో రామ మందిర నిర్మాణం

ఉమ్మడి పౌర స్మృతి, పౌరసత్వ సవరణ బిల్లుల ఆమోదానికి చర్యలు

అందరికీ ఆరోగ్యం..

2024 నాటికి ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం కింద ప్రతి జిల్లాలో ఒక వైద్య కళాశాల లేదా పీజీ వైద్య కళాశాల

1.5లక్షల ఆరోగ్య కేంద్రాల్లో టెలీమెడిసిన్, డయాగ్నోస్టిక్ లాబొరేటరీ

నవభారతానికి పునాది..

మెట్రో నెట్‌వర్క్ కిందకు 50 నగరాలు

రహదారుల నిర్మాణంలో రాష్ట్రాలకు సహకారం అందించేందుకు భారత్‌మాలా 2.0

ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.50లక్షల వరకు రుణాలు

విద్యారంగానికి ప్రాముఖ్యం..

2024 నాటికి 200 కొత్త కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల ఏర్పాటు

ఎంబీబీఎస్, స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య రెట్టింపు

ప్రపంచంలోనే టాప్ 500 విద్యాసంస్థల్లో భారత విద్యాసంస్థలకు చోటు దక్కేలా ప్రోత్సాహం

మహిళా సాధికారతే ధ్యేయంగా..

అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపు

పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్

త్రిపుల్ తలాక్, నిఖా హలాలా బిల్లులు ఆమోదం పొందేలా చర్యలు

## యుద్ధం ప్రకటించాక వైఎస్సార్‌సీపీ వెనుకడుగు వేయదు

వ్యాఖ్యానించారు. ఈ మీడియా యాజమాన్యాలు చంద్రబాబును ఆకాశానికి ఎత్తుతూ ప్రజలని మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల్లోకి చొచ్చుకుపోతున్న వైఎస్సార్‌సీపీని మాత్రం కుల మీడియా తొక్కే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ..రాధాకృష్ణ అసలు జర్నలిస్ట్ కాదు.. కొన్నేళ్ల క్రితం సాధారణ వ్యక్తిగా ఉన్న రాధాకృష్ణ ఇప్పుడు ఒక మీడియా సంస్థకు అధినేత ఎలా అయ్యాడు?. అందుకోసం ఆయన ఎన్నో చీకటి పనులు చేశారు. వైజాగ్‌లో ఏదో ఇంటి సమస్య వస్తే అందులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇరికించే ప్రయత్నం చేశారు. నేను మాట్లాడినట్టు తప్పుడు ఆడియో సృష్టించారు. పైగా ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిచామని అబద్ధాలు చెప్తున్న రాధాకృష్ణకు.. అది పోలీసుల డ్యూటీ అని తెలియదా?. ఎదుటి వ్యక్తి మీద యుద్ధం ప్రకటించాక వైఎస్సార్‌సీపీ వెనుకడుగు వేయదు. ఆదివారం రోజున చంద్రబాబు, రాధాకృష్ణలకు చెందిన ఓ వీడియో బయటకు వచ్చింది. ఈ సంభాషణలు చూస్తే రాధాకృష్ణ ఎంత దుర్మార్గుడో అర్థం చేసుకోవచ్చు. 2010-11లో రాధాకృష్ణ ఇన్వెస్టర్‌లను మోసం చేసినందుకు ఓ కేసు నమోదైంది. తనకు పెట్టుబడులు ఇచ్చి ఆదుకున్న ఇన్వెస్టర్లను రాధాకృష్ణ మోసం చేశారు.

టీడీపీ స్థాపకుడు ఎన్టీఆర్ అయితే ఆయన్ని వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు తన సొంత మామనే వాడు అని సంబోధిస్తున్నారు. ఈ వీడియో చూస్తే చంద్రబాబు, రాధాకృష్ణల సంబంధం ఎలాంటిదో అర్థమవుతోంది. ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానులు ఎవరు కూడా చంద్రబాబును సహించరు. బురద కుంటలో ఉండాల్సిన వ్యక్తిని మీడియా సంస్థకు అధిపతిని చేస్తే ఎలా ఉంటుందో, ఒక దుర్మార్గున్ని సీఎం చేస్తే ఎలా ఉంటుందో చూడొచ్చు. తోక పత్రిక, కుల పత్రిక ఏదో తప్పుడు వార్తలు సృష్టిస్తారు. వీళ్ల గుణం ఎంటో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. ఇటువంటి వారికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఎన్నికలను ప్రభావితం చేయడానికి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం. ఆంధ్రజ్యోతి సృష్టించిన ఫేక్ న్యూస్‌ను తెలుగు దొంగల పార్టీ నాయకులు వైరల్ చేస్తారు. రాధాకృష్ణ మీద ఈసీ అధికారులకు ఫిర్యాదు చేసాం. మేము ఈసీకి ఇచ్చిన ఫిర్యాదుల్లో కేవలం పది శాతం మాత్రమే పరిష్కారం అయ్యాయి. బీజేపీతో వైఎస్సార్‌సీపీకి ఎలాంటి పొత్తు లేదని తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 11వ తేదీ శెలవు

విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికలు ఈ నెల 11వ తేదీ గురువారం జరగనున్న నేప థ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాల యాలకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. భాస్కరరావు శెలవు ప్రకటించారు. పోలింగ్ కేంద్రా లు నిర్వహిస్తున్న స్కూళ్లకు సెలవు.

# హామీలు నెరవేర్చకుంటే రాజీనామా చేయండి

ఏలూరు: 'ప్రజలకు న్యాయం జరగాలంటే ఈ వ్యవస్థలో మార్పు రావాలి. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి రావాలి. అప్పుడే ఈ కుళ్లిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పు వస్తుంది. అప్పుడే రాజకీయ వ్యవస్థలో విలువలు, విశ్వసనీయత వస్తాయి. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయి. మనం యుద్ధం చేస్తుంది చంద్రబాబు నాయుడు ఒక్కడితోనే కాదు.. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, టీవీ9లతో కూడా. గత ఇరవై రోజులుగా చంద్రబాబు నాయుడు ఎన్నో కుట్రలు చేస్తున్నారు. ఎల్లో మీడియా ఒక్క అబద్ధం చెప్పి అది నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తుంది. చంద్రబాబు పాలనపై చర్చ జరగకుండా చూస్తున్నారు. ప్రతి రోజు పుకార్లు స ృష్టిస్తున్నారు.. కట్టుకథలు అల్లుతున్నారు. చంద్రబాబు వైఫల్యాలపై చర్చ జరగకుండా పక్కదారి పట్టిస్తున్నారు. చంద్రబాబు పాలనపై చర్చ జరిగితే కనీసం డిపాజిట్లు కూడా రావ'ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు. ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి క ృష్ణా శ్రీనివాసరావు(ఆళ్ల నాని), ఏలూరు ఎంపీ అభ్యర్థి కోటగిరి శ్రీధర్‌లను గెలిపించమని కోరారు.

పేదలకు ఇచ్చే ఫ్లాట్లలో అవినీతికి పాల్పడుతున్నారు..

ఇంకా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'నా సుదీర్ఘ పాదయాత్ర ఏలూరు గుండా కూడా సాగింది. ఆ సమయంలో మీరు చెప్పిన సమస్యలు నాకు గుర్తున్నాయి. ఏలూరు వన్ టౌన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 17 కోట్ల రూపాయలు కేటాయించారు. పనులు కూడా ప్రారంభించారు. పట్టణంలో ముంపు ప్రాంతాన్ని నివారించడానికి 30 కోట్ల రూపాయలతో సగం పనులను పూర్తిచేశారు. తీరా రాజశేఖరరెడ్డి గారు చనిపోయిన తరువాత ఆ పనులను ఎవరు పట్టించుకోలేదు. వర్షం పడితే ఈ ప్రాంతం మునిగిపోతుందని తెలిసినా కూడా.. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పెండింగ్ పనులను పూర్తిచేయలేదు. వైఎస్సార్ కేవలం ఈ నియోజకవర్గంలోనే 12 వేల ఇళ్లు కట్టించారు. కానీ ఈ రోజు పేదల కోసం ఇళ్లు కట్టాల్సింది పోయి.. వారికిచ్చే ఫ్లాట్లలో చంద్రబాబు అవినీతికి పాల్పడుతున్నారు.